


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

మంగళవారం 8 అక్టోబర్ 2024 12 పేజీలు




# మార్కెట్ కమిటి పాలకవర్గం నియామకం ఎప్పుడో..?

- ఊరిస్తున్న పదవులు
- ఆశగా ఎదురుచూస్తున్న కాంగ్రెస్ నాయకులు




సూర్య కోనరావుపేట

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై పది నెలలు కావస్తుంది. పదేళ్లుగా ఎలాంటి పదవులులేకుండా పార్టీ కోసం అహర్నిశలు పనిచేసిన నాయకులు కార్యకర్తలే కాకుండా ఇటీవల ఇతర పార్టీలోంచి కాంగ్రెస్ లో చేరిన వారు సైతం నామినేటెడ్ పదవుల కోసం ఎప్పుడెప్పుడా అంటూ వేయికళ్లతో ఎదురుచూస్తున్నారు. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు అయిన నాటి నుంచి కాంగ్రెస్ సర్కారు ఏర్పడ్డ నేటి వరకు కాంగ్రెస్ నాయకులకు పదవులు లేకపోవడం పదేళ్లుగా పదవులకు నోచుకోని వారంతా ఇపుడు తమకే అంటే తమకే నామినేటెడ్ పదవులు వరిస్తాయంటూ ఊహల లోకంలో విహరిస్తున్నారు. ఎవరికి వారే తమకే చైర్మన్ పదవి వస్తుందంటూ అనుకుంటున్నారు. 2లో

## ఎల్.ఆర్.ఎస్ క్రమబద్దికరణ
# త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు

- జిల్లా కలెక్టర్ శ్రీ హర్ష

సూర్య పెద్దపల్లి ప్రతినిధి 2లో



# శ్రీ మహచండి దేవిగా అమ్మవారు



సూర్య కరీంనగర్ ప్రతినిధి

మహాశక్తి ఆలయంలో శ్రీదేవి శరన్నవరాత్రులు సందర్బంగా 5వ రోజు శ్రీ దుర్గామాత అమ్మవారు శ్రీ మహచండి దేవిగా (స్కంద మాత) పండ్ల అలంకరణతో అమ్మవారు



## నేడే ఎములాడ ఏడొద్దుల
# 'సద్దుల బతుకమ్మ'

సూర్య వేములవాడ

- మున్సిపల్ ఆధ్వర్యంలో రూ.29 లక్షలతో అన్ని ఏర్పాట్లు
- పోలీస్ శాఖ భారీ బందోబస్తు
- హాజరుకానున్న ప్రముఖులు

8లో




# ప్రజవాణి ఆర్జీల పరిష్కారంలో జాప్యం వద్దు

- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

సూర్య రాజన్న సిరిసిల్ల 2లో



# మార్కెట్ కమిటీ పాలకవర్గం నియామకం ఎప్పుడో..?

**సూర్య కోనరావుపేట**
రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నిజామాబాద్ లో జరుగుతుంది. నియోజకవర్గంలో 5 వ్యవసాయ మార్కెట్ కమిటీలు (ఏఎంసీ) ఉన్నాయి. వేములవాడ, రుద్ర%శీ%గి, కథలపూర్,మేడిపల్లినిజామాబాద్ మార్కెట్ కమిటీలు ఉండగా వీటికి పాలకవర్గాలను నియమించడంలో జాప్యం జరుగుతోంది. వేములవాడ మార్కెట్ కమిటీ నుండి విడిపోయి కొత్తగా ఏర్పడ్డ నిజామాబాద్ మార్కెట్ కమిటీ కిగత ప్రభుత్వం నూతన ఏఎంసీ పాలకవర్గానికి సంబంధించిన కమిటీ పేర్లు అధిష్టానానికి పంపించగా ఎలక్షన్ నోటిఫికేషన్ రావడంతో పాలకవర్గం కమిటీ కి బ్రేక్ పడింది. ఈ క్రమంలో ఇప్పుడా అప్పుడా అన్నట్టు ఊరిస్తున్న నామినేటెడ్ పదవుల భర్తీ ప్రక్రియపై కాంగ్రెస్ శ్రేణులు సర్వంత్ర ఉత్కంఠతో ఎదురుచూస్తున్నారు. జిల్లాలో 10 ఏఎంసీలు ఉన్నాయి.7 ఏఎంసీ చైర్మన్లను ఇప్పటికే ప్రకటించారు. మిగతా మార్కెట్ కమిటీలకు తొందరగా పాలకవర్గాలు ఏర్పాటు చేయాలని పలువురు ఆశావాహులుకోరుతున్నారు.

**- నూతనంగా ఏర్పడ్డా మార్కెట్ కమిటీకి తొలి చైర్మన్ ఎవరు.?**
నియోజకవర్గంలో కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామంలో వ్యవసాయ మార్కెట్ కమిటీని మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు ఆధ్వర్యంలో 2022 - 23 సంవత్సరం లో లో నిర్మించారు. ప్రస్తుతం పాలకవర్గం ఏర్పాటు కోసం ప్రభుత్వం నుంచివెలువడి నోటిఫికేషన్ కోసం సర్వత్రా ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు.

**గతంలో చైర్మన్ కేటగిరి బీసీ**
జనరల్ ఉండగా ఇప్పుడు బిసి జనరల్ రిజర్వేషన్ ఖరారయింది. దీంతో ఏఎంసీ పీఠం కోసం మండలంలోని పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులు చైర్మన్ గిరీ కోసం తీవ్రంగా పోటీపడుతున్నారు. ఎవరికి వారే నాయకులను కలుస్తూ పైరవీలను కొనసాగిస్తున్నారు. ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఇదివరకే నిజామాబాద్ పాలకవర్గానికి సంబంధించిన వివరాలను అధిష్టానానికి పంపినట్టు సమాచారం ,అయితే అధిష్టానం ఎవరి పేరును ఖరారు చేయనుందోననేది వేచి చూడాల్సిందే...

# మత్స్యకారుల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

**- రాష్ట్ర ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్**

**సూర్య మంథని**
తెలంగాణ రాష్ట్రంలోని మత్స్యకార కుటుంబాల అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ అన్నారు. సోమవారం మంథని పట్టణంలోని తమ్మచెరువులో ఉచిత చేప పిల్లలను చెరువులో వదిలారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలోని అన్ని జిల్లాల్లో చేప పిల్లల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తు న్నామని రాష్ట్ర ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని చెరువుల్లో చేపపిల్లలను వేసి మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశయం మేరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాలు మేరకు వీటిని పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. వ్యవసాయం దాని అనుబంధ రంగాల్లో వెలుగులు నింపడమే తమ లక్ష్యమన్నారు. చేప పిల్లల పంపిణీ వల్ల భవిష్యత్ లో మత్స్యకారుల కుటుంబాల్లో సిరులు కురవాలని ఆకాంక్షించారు. అన్ని జిల్లాల్లో తెలంగాణ మత్స్యశాఖ తరుపున చేపల పంపిణీ కార్యక్రమం జరుగుతుందన్నారు. ప్రతి చెరువుకు మూడు రకాల చేప పిల్లలు ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పెండ్రు రమాదేవి, వైస్ చైర్మన్ శ్రీపతి బానయ్య కౌన్సిలర్లు కాయితి సమయ్య, చొప్పకట్ల హనుమంతు, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, జిల్లా డైరెక్టర్ పోతరవేణ క్రాంతి, మంథని మత్స్య సహకార సంఘం కార్యదర్శి గుండా రాజు, గంగపుత్ర సంఘం అధ్యక్షుడు అంకరి కుమార్, జిల్లా మత్స్యశాఖ అధికారి భాస్కర్, మత్స్య కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఫ్యామిలీ డిజిటల్ సర్వే వివరాలు పక్కగా నమోదు చేయాలి

**- సీఎం ఓ.ఎస్.డి వేముల శ్రీనివాస్**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**
రాష్ట్రంలో ఉన్న కుటుంబాల సంఖ్యను నిర్ధారించు కునేందుకు ప్రభుత్వం ఫ్యామిలీ డిజిటల్ సర్వే చేపట్టిందని, పైలెట్ ప్రాజెక్టు ద్వారా వచ్చే ఫలితాలను రాష్ట్రం అంతా ఈ సర్వే జరుగుతుందని సీఎం ఓ.ఎస్.డి వేముల శ్రీనివాస్ అన్నారు.సోమవారం సీఎం ఓ.ఎస్.డి వేముల శ్రీనివాస్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే పైలెట్ ప్రాజెక్టు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.జిల్లాలోని 3 అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన ప్రాంతాలు, పైలెట్ ప్రాజెక్టు సర్వే నిర్వహణకు రూపొందించిన బృందాలు,



ఇప్పటివరకు చేసిన సర్వే వివరాలు, ఎదురవు తున్న సవాళ్లు మొదలగు అంశాలను సీఎం ఓ.ఎస్.డి అధికారులను అడిగి తెలుసుకున్నారు. పైలెట్ ప్రాజెక్టు క్రింద పెద్దపల్లి ఎంపిక చేసిన ప్రాంతాల్లో 1127 కుటుంబాలు ఉంటాయనే ప్రభుత్వ రికార్డులు ఉంటే, 1700 కుటుంబాలు ఉంటాయని జిల్లా యంత్రాంగం భావిస్తే , చివరికి 2047 కుటుంబాల వివరాలను సర్వే ద్వారా వివరాలు స్వీకరించడం జరిగిందని అన్నారు. పైలెట్ ప్రాజెక్టు సర్వే లో కుటుంబంలో కొంతమంది సభ్యుల ఫోటో లేకపోయినప్పటికీ వివరాలు సేకరించాలని, ఫ్యామిలీ ఫోటో తప్పనిసరి కాదు అని, ఒక సభ్యుడు ఒకే కుటుంబంలో చోటు లభించేలా చూడాలని అన్నారు. ఒక కుటుంబ సభ్యుల ఫోటోలు మరో కుటుంబానికి పెట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే పైలెట్ ప్రాజెక్టు జిల్లాలో 3 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో కట్టుదిట్టంగా జరుగుతుందని అన్నారు.ఈ సమావేశంలో డి.పి. ఓ.వీర భూచయ్య , జడ్పీ సీఈవో, పెద్దపల్లి ఆర్. డి. ఓ. గంగయ్య సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రేపు హైదారాబాద్ లో తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఆవిర్భావ సభ

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**
తెలంగాణ ప్రజా ఫ్రంట్ 15వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈనెల 9న హైదరాబాదులో జరిగే సదస్సును జయప్రదం చేయాలని ప్రజా సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. పెద్దపల్లి తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద సోమవారం సదస్సు కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాదన కుమార స్వామి, తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ గుమ్మడి కొమురయ్య మాట్లాడుతూ ప్రజల మద్దతుతో తెలంగాణ ప్రజా ఫ్రంట్ సంస్థ 15 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సంస్థ లక్ష్యాలు,



భవిష్యత్ లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలుకై భవిష్యత్ కార్యాచరణ చర్చించడానికి 9న సుందరయ్య విజ్ఞాన కేంద్రం భాగ్ లింగంపల్లిలో రాష్ట్ర స్థాయి సదస్సును నిర్వహిస్తుందన్నారు. ప్రధాన వక్తలుగా పౌర హక్కుల నాయకులు ప్రొఫెసర్ హరగోపాల్, పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, ఉస్మానియా యూనివర్సిటీ తెలుగు విభాగం అధిపతి ప్రొఫెసర్ కాసీం, కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ కాత్యాయనీ విద్మహే పాల్గొంటున్నారని, ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, మేధావులు, కార్మిక, రైతులు, రైతుకూలీలు, విద్యార్థి, యువజన, మహిళలు పాల్గొని సదస్సును విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రజా సంఘాల నాయకులు కార్యక్రమంలో గాండ్ల మల్లేశం, నారా వినోద్, బాలసాని రాజయ్య, ముదిమడుగుల మల్లన్న, ఎరుకల రాజన్న, మార్వాడి సుదర్శన్, రామిళ్ల బాపు, వెల్తురు సదానందం, పులిపాక రవీందర్, బొంకూరి లక్ష్మణ్, బూపెల్లి సుధాకర్, దుర్గం లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీల పరిష్కారంలో జాప్యం వద్దు

**- కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ**

**సూర్య రాజన్న సిరిసిల్ల**
వివిధ సమస్యలపై ప్రజావాణికి వచ్చే అర్జీల పరిష్కారంలో జాప్యం చేయవద్దని కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ స్పష్టం చేశారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా, కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ, అదనపు కలెక్టర్ భీమ్యా నాయక్ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ఆయా శాఖలకు వస్తున్న అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సూచించారు. అనంతరం రెవెన్యూ శాఖ సమస్యలను కలెక్టర్ గూగుల్ మీట్ ద్వారా ఆయా మండల ప్రజా పరిషత్ అధికారులు మరియు తహసీల్దార్లతో సమీక్షించారు. వాటిని త్వరితగతిన పరిష్కరిం చాలని ఆదేశించారు. సోమవారం జరిగిన ప్రజావాణిలో రెవెన్యూ శాఖకు 38, జిల్లా పంచాయతీ అధికారికి 7,వ్యవసాయ శాఖకు 6, సిరిసిల్ల మున్సిపల్, ఉపాధి కల్పన శాఖ, డీఎండబ్ల్యూఓకు నాలుగు చొప్పున, ఎంపీడీవో కోనరావుపేటకు, నీటి పారుదల శాఖకు రెండు చొప్పున, వేములవాడ మున్సిపల్, ఎంపీడీవో తంగళ్ళపల్లి గంభీరావుపేట, బోయినపల్లి, వీర్నపల్లి కార్యాలయాలు, డిడబ్ల్యూఓ, ఎస్సీ కార్పొరేషన్, నీటిపారుదల శాఖ, డీఎస్ సీడీఓ, ఈఈ పిఆర్, సర్వే, విద్యాశాఖ, సెస్, హ్యాండ్లు హ్యాండ్లూ అండ్ టెక్స్టైల్స్, పరిశ్రమల శాఖ కార్యాలయాల కు ఒకటి చొప్పున దరఖాస్తులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ శేషాద్రి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్.ఆర్.ఎస్ క్రమబద్ధీకరణ త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**
జిల్లాలో పెండింగ్ ఉన్న ఎల్.ఆర్.ఎస్ క్రమబద్ధీకరణ దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేసేందుకు పక్కా కార్యాచరణతో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలు, పట్టణాలు కార్పొరేషన్ పరిధిలో మనకు వచ్చిన ఎల్.ఆర్.ఎస్ క్రమబద్ధీకరణ దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని, దరఖాస్తుదారులను నేరుగా లేదా ఫోన్ ద్వారా సంప్రదించి అవసరమైన సమాచారం సేకరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని రెవెన్యూ, నీటిపారుదల శాఖ, టౌన్ ప్లానింగ్ అధికారులు వారి లాగిన్ పరిధిలో ఉన్న ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను పరిశీలించి నిబంధనల ప్రకారం ఉన్న లే ఔట్ల క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకోవాలని, లాగిన్ దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, టౌన్ ప్లానింగ్ అధికారులు రెవెన్యూ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నిమ్ లో స్ట్రక్చర్ ట్రైనింగ్ ప్రోగ్రాం

**సూర్య సెంటినరీ కాలనీ**
సింగరేణి వ్యాప్తంగా ఆర్జీ-2 డివిజన్ లో 16.09.2024 వ తేదీ నుండి 07 వ తేదీ వరకు ఎంపిక చేసిన 29 మందికి ఫస్ట్ క్లాస్ మైన్ మేనేజర్ సర్టిఫికెట్ హోల్డర్స్ కు 21 రోజుల స్ట్రక్చర్ ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. వారి ట్రైనింగ్ లో భాగంగా వారికి అసెస్మెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా ప్రెజెంటేషన్ స్కిల్స్ పై పిపిటి ద్వారా అభ్యర్థులకు పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కార్పొరేట్ జీఎం (ఐ అండ్ పిఎం) ఏ.రవికుమార్, ఏరియా జనరల్ మేనేజర్ ఎల్.వి. సూర్యనారాయణ, జిఎం హెచ్ఆర్డి వి.కృష్ణయ్య లు పాల్గొని వారి వారి సామర్థ్యాలను పరీక్షించడం జరిగింది. రాబోయే రోజుల్లో గనులలో వివిధ పనులు నిర్వహించవలసిన అవసరాలను బట్టి ప్రతి అభ్యర్థి తగిన సామర్థ్యంతో నైపుణ్యంతో వృద్ధి చేసుకొని విధులు నిర్వహించవలసిన అవసరం ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీజీఎం (నిమ్) ఎస్డీజె హుస్సేన్, ఐఎస్ఓ ఎస్ఎంటిసి జీవీఎన్ విజయకుమార్, మిగతా సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వాసుపత్రి ముందు బతకమ్మ ఉత్సవాలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కకాల్వ శ్రీరాంపూర్ ప్రభుత్వ ఆసుపత్రి ముందు సోమవారం ఆస్పత్రి సిబ్బంది బత కమ్మ ఉత్సవాలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా డాక్టర్లు మహేందర్ ,శ్రీనివాస్ ఆధ్వ ర్యంలో ఆస్పత్రిలో పనిచేసే మహిళ సిబ్బంది పేర్చిన బతుకమ్మలతో ఆసుపత్రి ముందు ఆటపాటలతో బతుకమ్మలు ఆడారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ సరస్వతి, పీహెచ్ న్ భాగ్యలక్ష్మి, హెచ్ ఈ ఓ వినీత్ శ్రీనివాస్, హెల్త్ సూపర్వైజర్లు సరోజన, నీరజ, ఏఎన్ఎంలు,ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు పెండింగ్ డీఏలను ప్రకటించాలి

**- సమస్యల పరిష్కారానికై ఉద్యోగులను చర్చలకు పిలవాలి - సిపిఎస్ ను రద్దు చేసి ఓపిఎస్ ను పునరుద్ధరించాలి**

**- సమస్యలు పరిష్కరించకపోతే భవిష్యత్ కార్యాచరణ - ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ ,టీఎన్జీవోల రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ప్రభుత్వ ఉద్యోగులకు పెండింగ్ డీఏలను ప్రకటించాలని ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ ,టీఎన్జీవోల రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ డిమాండ్ చేశారు.కరీంనగర్ జిల్లా టిఎన్జీవోల భవన్లో టిఎన్జీవోల జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మారం జగదీశ్వర్ మాట్లాడుతూ మొదటి తేదీన జీతాలు ఇస్తున్నందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలుపుతూనే మాకు ఐదు డిఏలు పెండింగ్లో ఉన్నాయని దసరా కానుకగా రాజ్యాంగ బద్ద హక్కులైనా మూడు డిఏలను ప్రకటించాల్సిందిగా కోరారు. ఉద్యోగుల సమస్యలపై చర్చించడానికి ప్రభుత్వం మమ్ములను పిలవాల్సిందిగా అదేవిధంగా పెండింగ్ బిల్లులు అన్ని విడుదల చేయాల్సిందిగా, సిపిఎస్ ను రద్దు చేసి ఓపిఎస్ ను పునరుద్ధరించాల్సిందిగా డిమాండ్ చేశారు .ఈ కుబేర ద్వారా కాకుండా పాత పద్ధతిలో ఉద్యోగులందరికీ జిల్లా ట్రెజరీల ద్వారా జీతాలు చెల్లించే విధంగా చూడాలని అన్నారు. ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ ను ప్రవేశపెట్టాలని రిటైర్డ్ అయిన ఉద్యోగుల రిటైర్డ్ బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలని ,ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోయి సమర్థవంతంగా అమలు చేసేది ప్రభుత్వ ఉద్యోగులేనని ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం చూడవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది అని ప్రభుత్వ ఉద్యోగులు కూడా ప్రజలలో భాగస్వాములేనని గుర్తించాలని అని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులందరికీ ప్రభుత్వం నుంచి రాజ్యాంగ బద్దంగా రావలసిన లీవ్ సాలరీ , జీపీఎఫ్ లోన్లు, మెడికల్ బిల్లులు లీవ్ ఇన్ క్యాష్మెంట్ బిల్లులు కావచ్చు హౌస్ బిల్డింగ్ లోన్లు కావచ్చు అన్ని పెండింగ్లోనే ఉన్నాయి అని అన్నారు. ఉద్యోగులందరూ అసంతృప్తితో అసహనంతో ఉన్నారని ప్రభుత్వ ఉద్యోగుల సహనాన్ని పరీక్షించొద్దని దసరా కానుకగా మాకు మూడు డిఏలు పిఆర్సి ప్రకటించకపోతే భవిష్యత్తులో జరిగే పరిణామాలకు మేము బాధ్యులం కామని, ఉద్యమ కార్యచరణ ప్రకటిస్తామని ప్రభుత్వ ఉద్యోగులుగా ప్రభుత్వం ఏ ఆదేశాలు ఇచ్చినా వాటిని అమలు చేయుటలో మేము ముందుంటామని మా కష్టాలను కన్నీళ్లను గుర్తించి చూడవలసిన అవసరము ప్రభుత్వం పైన ఉందని అన్నారు. అదేవిధంగా మా పంచాయతీ కార్యదర్శులు అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్లు బడ్జెట్ లేక బిల్లులు పెట్టిన బిల్లులు రాక అధికారుల ఒత్తిడితో తమ సొంత పైసలతో పనులు చేస్తున్నారని వారికి బిల్లులు వచ్చే విధంగా ప్రభుత్వం చూడాలని దసరా సద్దుల బతుకమ్మ సంబరాలకు పంచాయతీ కార్యదర్శులకు బడ్జెట్ అలాట్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దారం శ్రీనివాస్ రెడ్డి ,సంఘం లక్ష్మణరావు, కోశాధికారి ముప్పిడి కిరణ్ కుమార్, నాగుల నరసింహస్వామి ,రాగి శ్రీనివాస్ ,గూడ ప్రభాకర్ రెడ్డి, ఒంటెల రవీందర్ రెడ్డి ,ఒంటెల ప్రసాద్ రెడ్డి ,గంగారపు రమేష్ ,సర్దార్ ఆర్మీమైందర్ సింగ్ ,రాజేష్, భరద్వాజ్, సబితా ,విజయలక్ష్మి ,ముల్క రాజేశ్వరరావు ,నాలుగో తరగతి ఉద్యోగ సంఘం అధ్యక్షులు కోట రామస్వామి, పెన్షనర్ల సంఘం అధ్యక్ష కార్యదర్శులు శంకరయ్య, పెండ్యాల కేశవరెడ్డి , దాసరి లింగయ్య ,మోసం అంజయ్య, మహేందర్ రెడ్డి ,రాజేశ్వరరావు ,పవన్ ,నగేష్ గౌడ్, కొండన్న ,హస్గర్ ,హరికృష్ణ లవ కుమార్, బరిగల శ్రీనివాస్, తదితరులు పోలు కిషన్ వివిధ డిపార్ట్మెంట్ల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

## బతుకమ్మ పోటీలో తిమ్మాపూర్ యూనిట్కి ప్రథమ బహుమతి

**సూర్య తిమ్మాపూర్**



టీఎన్జీవో కరీంనగర్ జిల్లా ఆధ్వర్యంలో జరిగిన బతుకమ్మ పోటీలో తిమ్మాపూర్ యూనిట్కి ప్రథమ బహుమతి గెలుపొందడం జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ ఈఎన్సీ శంకర్ మహిళా ఉద్యోగులకు అభినందలు తెలుపడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాసరెడ్డి కార్యదర్శి సంఘం లక్ష్మణరావు తిమ్మాపూర్ యూనిట్ అధ్యక్షులు పోలు కిషన్ సరిత, ధనలక్ష్మి, పవిత్ర జిల్లా నాయకులు కిరణ్,రవీందర్ రెడ్డి, రమేష్, ప్రసాద్ రెడ్డి,పవన్, ఎన్ టి పి ఏ లు వెంకటేశ్వర్లు, ఎల్ రామచంద్రారెడ్డి,హర్విందర్ సింగ్, కే శ్రీనివాస్,ఎండి అజ్గర్ అలీ, రామస్వామి,రాజయ్య,అలాగే మహిళా సోదరీ మణులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈఎంసీ శంకర్,మారం జగదీశ్వర్లను, టీఎన్జీవో జిల్లా అధ్యక్ష కార్యదర్శులను సన్మానించడం జరిగింది.

## మెడికల్ క్యాంపును ప్రారంభించిన ఎమ్మెల్యే

**సూర్య తిమ్మాపూర్**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మొగిలిపాలెం గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో బిగ్ టీవీ ఛానల్ ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంప్ ఉచిత వైద్య శిబిరం రేనే హాస్పిటల్ అలాగే శరత్ కంటి ఆస్పటల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెడికల్ క్యాంపును ఎంఎల్ఏ కవ్వంపల్లి సత్యనారాయణ ప్రారంభించారు. సీజనల్ వ్యాధులు వస్తున్న తరుణంలో బిగ్ టీవీ నిర్వహిస్తున్న మెగా శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ తిమ్మాపూర్ మండలం అధ్యక్షులు మోరపల్లి రమణారెడ్డి, శ్రీనివాసరావు, కొండలరావు, కాంగ్రెస్ నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిని పరామర్శించిన ప్రణవ్

**సూర్య, ఇల్లందకుంట**



ఇల్లందకుంట మండల పరిధిలోని వాగొడ్డు రామన్నపల్లి గ్రామానికి చెందిన కారింగుల స్వప్న-రాజేందర్ ల కుమార్తె శివాన్వి 7 సంవత్సరాల పాప ఇటీవల పాముకాటుకు గురికాగా హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ప్రణవ్ వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వాగొడ్డు రామన్నపల్లి గ్రామ శాఖ,ఇల్లందకుంట మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## బేతిగల్లో మహా అన్న ప్రసాదం

**సూర్య, వీణవంక**

వీణవంక మండలం బేతిగల్ గ్రామ రామాలయంలో ప్రతిస్థాపించిన దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం మహా చండియాగం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కాగా మడ్డి చిరంజీవి ఆధ్వర్యంలో మహా అన్న ప్రసాద కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజలు ఆధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ అన్న ప్రసాద వితరణలో అర్చకులు నరసింహచార్యులు, సభ్యులు దేవరాజ్, సాయి కుమార్, హరీష్, అభిరామ్, భాస్కర్, గణేష్, సతీష్, అంజి తదితరులు ఉన్నారు.

## దుర్గామాత సన్నిధిలో బోనాల సందడి

**సూర్య, హుజురాబాద్**



దసరా, దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని పట్టణంలోని 4వ వార్డు ప్రతాపవాడలో కందుల సందీప్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన దుర్గామాతకు భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఆదివారం రాత్రి దుర్గామాత సన్నిధిలో బోనాల వేడుకను నిర్వహించగా ఆద్యాంతం భవానీ దేవి నామస్మరణలతో పరవశించింది. పూజారి భార్గవ్ వేదమంత్రోచ్చరణల నడుమ దుర్గాదేవికి ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహించగా భక్తులు అమ్మవారిని కొలిచి తరించారు. రాత్రి కాలనీలోని మహిళలు తమ ఇండ్లలో బోనాలను తయారు చేసి డప్పుచప్పుళ్ళ కోలాహలం మధ్య ఊరేగింపు నిర్వహించి దుర్గాదేవి సన్నిధికి తీసుకువచ్చి అమ్మవారికి నైవేధ్యాలను సమర్పించారు. ఈ బోనాల కార్యక్రమంలో కళాకారుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు మనోహర్, కృష్ణ, విజయ్, శరత్, హరీష్, దిలీప్, రుత్విక్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## దళిత బంధు నిధుల విడుదల కోసం ధర్నా

**సూర్య, హుజురాబాద్**



దళిత బంధు రెండో విడత నిధులు వెంటనే విడుదల చేయాలని కోరుతూ సోమవారం హుజురాబాద్ పట్టణంలో ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. ఈ సందర్భంగా ఉమ్మడి రీజియన్ ఇంచార్జీ చిలువేరు శ్రీకాంత్ మాట్లాడుతూ నియోజకవర్గంలో పైలెట్ ప్రాజెక్టు కింద దళితులకు గత ప్రభుత్వం 10 లక్షల రూపాయలు అందించిందని అన్నారు. కొంత మందికి రెండో విడత నిధులు ప్రభుత్వం ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం కూడా రెండో విడత నిధులు మంజూరు చేయకుండా అపుతుందని అన్నారు. దళితుల ప్రయోజనాల కోసం వెంటనే వారికి నిధులు విడుదల చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువులు దళిత బంధు బాధితులు, ధర్మ సమాజ్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అధిక సాంద్రత పద్ధతి, పత్తి సాగు విధానం పై రైతులకు శిక్షణ

**సూర్య, జమ్మికుంట రూరల్**



జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో గల రైతు వేదికలో సోమవారం అధిక సాంద్రత పద్ధతి, పత్తి సాగు చేసే విధానంపై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో మడిపల్లి గ్రామంలో ప్రపంచ పత్తి దినోత్సవం సందర్భంగా అధిక సాంద్రత పద్ధతిపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కెవికె కీటక శాస్త్రవేత్త డి. శ్రీనివాస్ రెడ్డి అధిక సాంద్రత పద్ధతి పత్తి సాగు చేసే విధానం, అనువైన రకాలు మొక్కల మధ్య దూరం, ఎరువుల యాజమాన్య పద్ధతులు మొక్కల ఆకృతిని నియంత్రించడానికి ఉపయోగించే పెరుగుదల నియంత్రణకారిణి యొక్క ప్రాముఖ్యత, గులాబి రంగు పురుగు నియంత్రించడానికి ఏర్పాటు చేయాల్సిన లింగాకర్షణ బుట్టల ఆవశ్యకత గురించి రైతులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్త డి. శ్రీనివాస్ రెడ్డి, మడిపల్లి ఏఈఓ రాంప్రసాద్, యంగ్ ప్రొఫెషనల్ రాజేష్, విష్ణు, ప్రవీణ్, డిసిఐ ఇంచార్జీ మహేందర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వాహనాలను తనిఖీ చేసిన ఎస్ఐ

**సూర్య, వీణవంక**



వీణవంకలోని హెచ్.పి పెట్రోల్ బంకు వద్ద సోమవారం ఎస్ఐ తోట తిరుపతి ఆధ్వర్యంలో పోలీసులు వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలను నడిపిన, లైసెన్స్ లేకుండా వాహనాలను నడిపిన వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే హెల్మెట్ ధరించి వాహనాలను నడపాలని, తద్వారా ప్రమాదాలను అరికట్టవచ్చని తెలిపారు.

## పిడిఎస్ బియ్యం పట్టివేత

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణ శివారులోని సిర్సపల్లి క్రాస్ రోడ్ వద్ద అక్రమంగా తరలిస్తున్న 10.5 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పట్టుకున్నట్లు హుజురాబాద్ టౌన్ సిఐ తిరుమల్ గౌడ్ తెలిపారు. బియ్యాన్ని ఆటోలో తరలిస్తుండగా క్రాస్ రోడ్ వద్ద 18,900 రూపాయల విలువ కలిగిన బియ్యాన్ని పట్టుకున్నారు. కాగా బియ్యాన్ని తరలిస్తున్న ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

## వ్యవసాయ అధికారుల క్షేత్ర పర్యటన

**సూర్య, హుజురాబాద్ రూరల్:(5)**



హుజురాబాద్ మండలం రంగాపూర్, రాంపూర్ గ్రామాలలో సోమవారం పొలాలను హుజురాబాద్ సహాయ వ్యవసాయ సంచాలకులు జి. సునిత సందర్శించి రైతులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో వరి పంటలో ఎదురయ్యే సుడి దోమ, వరి కంకి నల్లి, బ్యాక్టీరియా ఆకు ఎండు తెగులు గురించి తెలియజేస్తూ వాటి నివారణకు చేపట్టవలసిన యాజమాన్య పద్ధతులను తెలిపారు. వరి సుడి దోమ నివారణకు డైనోతెఫ్యూరాన్ 0.5 గ్రా. లేదా పైమెట్రోజైన్ 0.5 గ్రా. 1లీ నీటికి కలిపి కుదుళ్ళ తడిచేలా పిచికారి చేయాలని తెలియజేస్తూ వరి కంకి నల్లి కి ప్రోపగైట్ 1.5 ఎంఎల్ లేదా అబాసిన్ 0.4 ఎంఎల్ 1 లీ నీటికి కలిపి పిచికారి చేయాలని అన్నారు. అదే విధంగా బ్యాక్టీరియా ఆకు ఎండు తెగులు నివారణకు టేబుకొనజోల్ ం ట్రైఫ్లాక్సీస్ట్రోబిన్ 0.5 గ్రా. లేదా అగ్రిమైసిన్ 0.4 గ్రా. 1 లీ నీటికి కలిపి పిచికారి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మండల వ్యవసాయ అధికారి బూమి రెడ్డి, ఏఈఓ నిఖిల్ కుమార్, అంగిడి సుధాకర్, రేవల్లి తిరుపతి, మనెమ్మలు పాల్గొన్నారు.


నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
జగిత్యాల
మంగళవారం 8 అక్టోబర్ 2024 4


# ప్రజల సమస్యలకు పరిష్కారం ప్రజావాణి

## - ప్రజావాణి ఫిర్యాదులు :25 - జిల్లా అదనపు,కలెక్టర్ పి. రాంబాబు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలను సత్వర పరిష్కార మార్గం చూపాలని జిల్లా అదనపు కలెక్టర్ పి . రాంబాబు, సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) గౌతమ్ రెడ్డి, తో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు,కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో



పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయప్రయాలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 25,ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల, కోరుట్ల, ఆర్డీవోలు, మధు సుధన్, శ్రీనివాస్,కలెక్టరేట్ ఏ.ఓ. హన్మంతరావు, పంచాయతీ అధికారి, రఘు వరుణ్, జగిత్యాల ,వివిధ జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, , తదితరులు పాల్గొన్నారు.

## గ్రీవెన్స్ డే సందర్భంగా పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్ పి అశోక్ కుమార్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు.

## నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న విప్

**సూర్య పెగడపల్లి**



దుర్గా శరన్నవరాత్రి ఉత్సవాలు పురస్కరించుకొని మండల కేంద్రంలోని స్వయంభు శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో దుర్గా నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా సోమవారం శాకంబరి అవతారంలో అమ్మవారు దర్శనమీయగా ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దుర్గామాత దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి గుండి శ్రీనివాస శర్మ అరుణ, వేద ఆశీర్వచనాలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కమిటీ సభ్యులు ఎమ్మెల్యే శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఒరుగల శ్రీనివాస్, నాయకులు బుర్ర రాములు గౌడ్, గంర్ర వెంకటరావు చెట్ల కిషన్ చాట్ల విజయభాస్కర్, ప్రశాంత్, ఎల్లయ్య, బలేని వంశీ రావు, తదితరులు పాల్గొన్నారు.

## మెడిసిన్ సీటు సాధించిన అక్షితను అభినందించిన జువ్వాడి

**సూర్య -కోరుట్ల**



కోరుట్ల పట్టణంలోని అర్బన్ కాలనీకి చెందిన తుమ్మడిఅక్షిత ఎం సెట్ లో 2914వ ర్యాంక్ తొ వైద్య విద్య కోసం సీటు సాధించింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు శనివారం అక్షితను ఘనంగా సన్మానించి డాక్టర్ గా భవిష్యత్తులో పేద ప్రజలకు సేవ చేయాలని ఆశీర్వదించారు . విద్యార్థిని తల్లిదండ్రులు తమకు గతంలో అర్బన్ కాలనీలో ఇల్లు మంజూరి చేయించి స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు తమను ఆదుకున్నారని ఈరోజు మా అమ్మాయి మెడికల్ సీటు సాధించించడం పట్ల ఆనందం గా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావుతోపాటు స్థానిక మున్సిపల్ వార్డు కౌన్సిలర్ పుప్పాల ఉమాదేవి ప్రభాకర్ , కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం, భూస రాజేశ్వర్, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

## లైంగిక వేధింపుల నిరోధక కమిటీల ఏర్పాటుకు కలెక్టర్ కు వినతి

**సూర్య జగిత్యాల అర్బన్**

జిల్లాలో లైంగిక వేధింపుల నిరోధక కమిటీలు సత్వరం ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ను బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షురాలు గంగం జలజ ప్రజావాణిలో ఇచ్చిన వినతిపత్రంలో కోరారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లో జరిగిన ప్రజావాణిలో ఆమె సమర్పించిన వినతిపత్రంలో జిల్లాలో ఎక్కువ శాతం మహిళా ఉద్యోగులు ఉన్న మహిళా శిశు సంక్షేమ,వైద్య,ఆరోగ్య శాఖ ,విద్యాశాఖ ,తదితర కార్యాలయాల్లో, ప్రభుత్వ సంస్థల కార్యాలయాల్లో ,ఆర్.టీ.సి, బ్యాంకు లు తదితర సంస్థల్లో కొందరు మహిళా ఉద్యోగులు తమపై జరుగుతున్న వేధింపులను తమ సంఘం దృష్టికి తెచ్చారని ,కమిటీలు లేక పోవడం వలన తమలో తామే కుమిలిపోతున్నామన్నారని చెబుతున్నారన్నారు. ఏళ్ళ కింద ఏర్పాటు చేసిన జిల్లా కమిటీలో మహిళా అధికారులు బదిలీ అయినప్పటికీ కొత్త కమిటీ ఏర్పాటులో సంబంధించిన అధికారులు శ్రద్ధ చూపడం లేదని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు.వెంటనే అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో, సంస్థల్లో, బ్యాంకుల్లో, ఆర్.టి.సి.,కంపెనీలు,కారా?నాల్లో లైంగిక వేధింపుల నిరోధక కమిటీలు ఏర్పాటుచేసి, ఫిర్యాదుల బాక్సులు పెట్టించి,అవగాహన సదస్సులు ఏర్పాటు చేయడంలో జాప్యం చేస్తే తమ బీసీ మహిళా సంఘం తరపున ఆందోళనలు నిర్వహిస్తామని గంగం జలజ తమ సంఘం తరపున ప్రకటించారు.

## దుర్గా మాతను దర్శించుకున్న ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్,

**సూర్య,ఎండపల్లి**



దేవి నవరాత్రుల సందర్భంగా ఎండపల్లి మండలం రాజారాంపల్లి లో నిర్వహిస్తున్న దుర్గ శరన్నవరాత్రుల ఉత్సవాల్లో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ,పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు , అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు,అర్చకులు ప్రభుత్వ విప్ కు అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేసారు, ఈ కార్యక్రమంలో పీసీసీ కార్యవర్గ సభ్యులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పైలెందర్ రెడ్డి ,సంఘ రమేష్ ,గాజుల విజయ్ ,పార్టీ శ్రేణులు,భక్తులు,మహిళలు యువత పాల్గొన్నారు.

## రాజారాంపల్లి లో ఉచితంగా చీరల పంపిణీ

**సూర్య ఎండపల్లి**



మండలంలోని రాజారాంపల్లి గ్రామంలో దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా దసరా పండగను పురస్కరించుకుని గ్రామ మహిళలకు,సామాజిక సేవకులు సంగ అరుణ రమేష్ దంపతులు ఉచితంగా అమ్మ వారి దీవెనలతో చీరలు అంద జేశారు, చీరలు అందుకున్న మహిళలు సంతోషంతో చిరు నవ్వులు చిందిస్తూ, చీరలు తీసుకొని ఆనందాన్ని వ్యక్తం చేస్తు చిరు నవ్వులు చిందిస్తున్నారు, అలాగే దాతలు గ్రామంలోని హనుమాన్ ఆలయం సమీపంలో దుర్గా దేవి అమ్మ వారి మండపం వద్దకు వచ్చే మహిళలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు,ఈ కార్యక్రమంలో గ్రామ మహిళా మణులు ,యువత పాల్గొన్నారు.

## పద్మశాలి సాంస్కృతిక వేదిక, ఆధ్వర్యంలో నేడు మహా బతుకమ్మ సంబరాలు

**సూర్య జగిత్యాల**



జగిత్యాల పద్మశాలి సాంస్కృతిక వేదిక, ఆధ్వర్యంలో మంగళవారం మహా బతుకమ్మ సంబరాలు నిర్వహించ నున్నట్టు నిర్వాహకులు తెలిపారు. పద్మశాలి సాంస్కృతిక వేదిక, ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ మహా బతుకమ్మ సంబరాలు జగిత్యాల పట్టణంలోని అంగడి బజారులో నిర్వహిస్తున్నామని అధిక సంఖ్యలో పట్టణ మహిళలు బతుకమ్మలతో రావాలని కోరారు. అదేవిధంగా బతుకమ్మ సంబరాల అనంతరం మహిళలకు కానుకలు ఇవ్వబడునని అలాగే అమ్మవారి ప్రసాదం అందజేయడం జరుగుతుందని వారు తెలిపారు.ఈ సమావేశంలో పద్మశాలి సాంస్కృతిక వేదిక సభ్యులు బాలే శోభారాణి, చెట్ పెల్లి స్వప్న, వీరబత్తిని కవిత, వాసం సునీత, కస్తూరి శైలజ, మ్యాన శబరి, మంచాల జమున, సాంబారి కళావతి పాల్గొన్నారు.

## దుర్గా దేవిని దర్శించుకున్న బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్

**సూర్య జగిత్యాల టౌన్**



దుర్గా శరన్నవరాత్రోత్సవాలలో భాగంగా జగిత్యాల పట్టణంలోని భక్త మార్కండేయ దేవాలయంలో శ్రీ గాయత్రీ దుర్గా అమ్మవారిని సోమవారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జ్ భోగ శ్రావణి దర్శించుకుని ఓడి బియ్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ అధ్యక్షులు రంగు గోపాల్, పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు భోగ గంగాధర్, పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షులు ఓల్లాల గంగాధర్, సాంబారి కళావతి, గదాసు రాజేందర్, అడెపు సత్యం, గుండేటి గోపి కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ గొల్లపల్లి వారి కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

**సూర్య గొల్లపల్లి**



గొల్లపల్లి మండల కేంద్రంలోని రెడ్డి సంఘ భవనంలో సోమవారం ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. లయన్స్ క్లబ్ ఆఫ్ గొల్లపల్లి ఉచిత కంటి చికిత్స శిబిరం చేపట్టారు. లయన్స్ క్లబ్ ఆఫ్ గొల్లపల్లి కంటి ఆసుపత్రి రేకుర్తి కరీంనగర్ వారి సౌజన్యంతో లయన్స్ క్లబ్ ఆర్సీ లయన్ రాజేందర్ సహకారంతో సోమవారం రోజున గొల్లపల్లి మండల కేంద్రంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లైనింగ్ క్లబ్ చైర్మన్ లయన్ ముసుకు కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించిన శిబిరానికి వివిధ గ్రామాల నుండి 150 మంది వచ్చేసి తమ పేరును నమోదు చేసుకొని, బి పి, షుగర్, కంటి పరీక్షలు చేయించుకున్న అనంతరం 70 మంది కంటి ఆపరేషన్ కోసం అర్హత సాధించి నట్టు తెలిపారు .నిబంధన ప్రకారం ఈ రోజు 35 మందిని కంటి ఆపరేషన్ కోసం రేకుర్తి కంటి ఆసుపత్రికి, రేకుర్తి బస్సు ద్వారా పంపినట్లు వివరించారు. నేత్ర చికిత్స కోసం వెళ్లే వారికి ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత కంటి ఆపరేషన్, ఉచిత భోజనం ,వారి వెంట వెళ్లే సహాయక వ్యక్తులకు కూడా ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత భోజనం వసతి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు గొల్లపల్లి ఎస్సై చిర్ర సతీష్, ఆర్సీ లయన్ రాజేందర్, గొల్లపల్లి లైన్స్ క్లబ్ అధ్యక్షుడు ముసుకు కరుణాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి లయన్ నరహరి, కోశాధికారి లయన్ సత్యనారాయణ, గొల్లపెల్లి లయన్స్ క్లబ్ సభ్యులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఏ జి పి ని సన్మానించిన కృష్ణారావు

**సూర్య కోరుట్ల టౌన్**

కోరుట్ల న్యాయస్థానంలో ప్రభుత్వ సహాయ న్యాయవాది( ఏ జి పి) గా నియమితులైన గోనె రాజేష్ ఖన్నాను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు సోమవారం ఘనంగా సన్మానించారు.పట్టణంలోని జువ్వాడి భవన్లో జరిగిన కార్యక్రమంలో ఏజీపీని ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు గంగుల రాంగోపాల్,కస్తూరి రమేష్,తోట ఆంజనేయులు,తోకల రమేష్,ఆడెపువినోద్ పట్టణ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మచ్చ కవిత తదితరులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com



# జి పి సిబ్బంది వేతన బకాయిలు వెంటనే చెల్లించాలి

## - కలెక్టరేట్ ఎదుట జీపి కార్మికుల ధర్నా

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

గ్రామపంచాయతీ సిబ్బంది వేతన బకాయిలను వెంటనే చెల్లించాలని సిఐటియు గ్రామపంచాయతీ యూనియన్ పెద్దపెల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ అరుణ శ్రీకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు గ్రామపంచాయతీ యూనియన్ వర్కింగ్ అధ్యక్షులు సీపెల్లి రవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఖాజా మాట్లాడుతూ గ్రామ పంచాయతీ సిబ్బందికి బకాయి వేతనాలు వెంటనే విడుదల చేయాలని, మల్టీ పర్పస్ విధానం రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామాల్లో విలేజ్ వాటర్ అసిస్టెంట్లుగా పని చేస్తున్న పంచాయతీ సిబ్బంది సీనియార్టిని గుర్తించి వేతనాలు పెంచి ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు.గ్రామాలలో పారిశుధ్యం, మంచినీటి సరఫరా, వీధి లైట్లు, డంపింగ్ యార్డ్స్, హరితహారం, పల్లె పకృతి



వనాలు, వైకుంఠధామాలు తదితర పనుల్లో నిత్యం శ్రమిస్తూ గ్రామీణ ప్రాంతాలలో ఎలాంటి అంటువ్యాధులు, అనారోగ్యాలు రాకుండా ప్రజలకు సేవలందిస్తున్నామని గుర్తు చేశారు. సంవత్సరాల తరబడి విధులు నిర్వహిస్తున్నా నేటికీ పనికి భద్రత, శ్రమకు తగిన వేతనం, ఎలాంటి గుర్తింపుకు నోచుకోలేదని ఆవేదన వ్యక్తంచేశారు. దసరా పండుగ పూట కూడా పంచాయతీ కార్మికులు పస్తులుండాల్సిన పరిస్థితి ఏర్పడిందని, తక్షణమే బకాయి వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

మల్టీపర్పస్ వర్కర్ పంచాయతీ కార్మికులు అన్ని రకాల పనులు చేయడం వల్ల ఆ పనులలో తగిన నైపుణ్యం లేక పనిచేసే క్రమంలో ప్రమాదాలు జరిగి అనేక మంది కార్మికులు మరణించారని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారం చేపడితే పంచాయతీ కార్మికులకు వేతనాలు పెంచి పర్మినెంట్ చేస్తామని తమ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిందని అన్నారు. వెంటనే కార్మికులను పర్మినెంట్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని, పెండింగ్ వేతనాలు చెల్లించాలని, మల్టిపర్పస్ విధానం రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా కమిటీ సభ్యులు ఇరుగురాల లచ్చయ్య, తీట్ల శ్రీనివాస్, జంగవెల్లి నరేష్, లక్ష్మణ్, అశోక్, ఆకుల రాజయ్య, ప్రేమ్ కుమార్, పైడిపల్లి నాగయ్య, నరేష్, శంకర్, రవి, తదితరులు పాల్గొన్నారు.

## మందకృష్ణ ఉద్యమానికి మాదిగశక్తి మద్దతు

**సూర్య పెద్దపల్లి**



మాదిగ జాతి ప్రయోజనాల కోసం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ చేపట్టనున్న ఆందోళనకు తాము సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు మాదిగ శక్తి వ్యవస్థాపక అధ్యక్షులు బొంకూరి సురేందర్ సన్నీ తెలిపారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో సోమవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం, నిండు అసెంబ్లీలో మాట్లాడిన మాటలకు కట్టుబడి ఎస్సీ వర్గీకరణ ద్వారానే ఉద్యోగ నియామకాలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ అంశంలో సుప్రీమ్ కోర్టు సర్వోన్నత న్యాయస్థానం తీర్పును వెలువరించిన వెంటనే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో మాట్లాడుతూ అన్ని రాష్ట్రాల కంటే ముందుగా తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తామని, అవసరమైతే గ్రూప్ ఉద్యోగాలలో వర్గీకరణ ద్వారానే ఉద్యోగ నియామకాలు చేపట్టడానికి ఆర్డినెన్సు తీసుకొని వస్తామని చెప్పి ఇప్పుడు మాట మార్చడం సరికాదన్నారు. మాల ఎంపిలు, ఎమ్మెల్యేల ఒత్తిడి లొంగి వర్గీకరణ అంశాన్ని ప్రక్కకు పెట్టి ఉద్యోగ నియామకాలు చేపట్టడానికి పూనుకోవడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఉద్యోగ నియామకాలలో ఎస్సీ మాదిగ, ఉప కులాలు నష్టపోకుండా వర్గీకరణ ద్వారానే ఉద్యోగ నియామకాలు చేపట్టాలని ప్రభుత్వాన్ని మాదిగ శక్తి తరపున డిమాండ్ చేశారు.

## మున్సిపల్ సమావేశంలో పలు అంశాలకు ఆమోదం

**సూర్య మంథని**



మంథని మునిసిపల్ కార్యాలయములో మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమ సురేష్ రెడ్డి అధ్యక్ష తన మున్సిపల్ ఇంచార్జ కమిషనర్ ఎన్.మనోహర్ జనరల్ బాడీ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో అవసరమగు అంశాలు కౌన్సిల్ సభ్యులతో చర్చించి ఆమోదం తీసుకోవడం జరిగింది. ఈ కార్య క్రములో మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీపతి బానయ్య, గుండా విజయ లక్ష్మి పాపారావు, శ్రీ ఆరేపల్లి కుమార్, శ్రీ కుర్ర లింగయ్య, నక్క నాగేంద్ర శంకర్, కాయితి సమ్మయ్య, గర్రెపల్లి సత్యనారాయణ, చొప్పకట్ల హను మంత రావు, వి.కే రవి, వేముల లక్ష్మి సమ్మయ్య మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



టీ.ఎఫ్.ఐ.డి.సి ప్యాకేజీ-6 ద్వారా నిధులతో పెద్దపల్లి పట్టణంలోని పలు వార్డులలో ఎమ్మెల్యే చింత కుంట విజయ రమణారావు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. 11వ వార్డు రంగంపల్లి లో 91.50 లక్షలతో,8వ వార్డు శివపురి కాలని లో 29 లక్షల రూపాయల నిధులతో సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలకు స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తామని, పట్టణాన్ని సుందరీకరించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఈర్ల స్వరూప, పట్టణ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వకీల్ పల్లి గనిని తనిఖీ చేసిన డిఎంఎస్

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ ఆర్జీ-2 డివిజన్ పరిధిలోని వకీల్ గనిను డిఎంఎస్ (ఎలక్ట్రికల్) రాజీవ్ ఓం ప్రకాష్ వర్మ తనిఖీ చేశారు. ఆయనను వకీల్ గని అధికారులు సాదరంగా ఆహ్వానించి, శాలువా మరియు బొకేతో సత్కరించారు. ముందుగా వారు ప్రాజెక్ట్ అధికారి కార్యాలయంలో సర్వే మ్యాప్ ద్వారా పని ప్రదేశాలను పరిశీలిం చారు. అనంతరం వారు అధికారులతో కలిసి గనిలోనికి దిగి కంటిన్యూస్ మైనర్, ఎల్ హెచ్డీ పని స్థలాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ తనిఖీలో రక్షణ పై అవగాహన, నైపుణ్యతను పెంపొందించడం కొరకు, సంబంధిత అధికారు లకు, సూపర్వైజర్ లకు శిక్షణ ను ఏర్పాటు చేయాలని సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వారి వెంట గని ప్రాజెక్ట్ అధికారి ఏ.నెహ్రూ, ఏరియా ఇంజనీర్ నరసింహారావు, గని మేనేజర్ రవి కిరణ్, ఆర్జీ రీజియన్ సేఫ్టీ డీజీఎం ఐఎస్ఓ అశోక్ కుమార్, గ్రూప్ ఇంజనీర్ చంద్ర శేఖర్, వర్క్ షాప్ డీజీఎం ఎర్రన్న, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ లు, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగనియామకంలో మాదిగలను మోసం చేస్తున్న ప్రభుత్వం

### - ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు అంబాల రాజేందర్

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



ఎస్సీ వర్గీకరణ ప్రకారం ఉద్యోగ నియామకాలు చేపడతామని అవసరమైతే అందుకోసం ఆర్డినెన్సు తీసుకు వస్తామని అసెంబ్లీలో హామీ ఇచ్చి రెండు నెలలు కాలయాపన చేసి ఉద్యోగాలు భర్తీ చేస్తూ తెలంగాణ ప్రభుత్వం మాదిగలను మోసం చేస్తుందని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు అంబాల రాజేందర్ అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైఖరికి నిరసనగా ఈ నెల 9 న అంబేద్కర్ విగ్రహాల వద్ద నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయాల వరకు నిరసన ప్రదర్శనలు చేస్తామన్నారు. మహాజననేత మంద కృష్ణ మాదిగ ఆదేశాల మెరకు మాదిగ, మాదిగ ఉపాకులాలు, విద్యార్థి విభాగం, నిరుద్యోగులు ఈ కార్యక్రమంలో భారీగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు అంబాల రాజేందర్ వెంట జిల్లా నాయకులు పుల్లూరి సాగర్, కొండ్ర వివేక్,పాల శంకర్, సదానందం, బొల్లి స్వామి,చిన్న స్వామి,పుల్లూరి సదానందం తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బృందం సభ్యులు పర్యటన

**సూర్య పెద్దపల్లి రూరల్**



మండలంలోని ములసాల, రాగినేడు గ్రామాల్లో కేంద్ర బృందం సభ్యులు పర్యటించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ద్వారా అందించిన నిధుల తో చెప్పట్టిన పనులు, పెన్షన్లు, గ్రామ పంచాయతీ రికార్డులు, పీఎం ఎఫ్ ఎం ఈ ద్వారా లబ్ది పొందిన వారితో ఉపాది పై అడిగి తెలుసుకున్నారు. ఎన్ ఎల్ ఎం టీం బాల మురళి, సునీల్, ఎంపిడోవో ఘనుకోట శ్రీధర్, ఎంపీవో ఫయాజ్ అలీ, ఏపీవో రమేష్ బాబు, జె ఈ రాజయ్య, టెక్నికల్ అసిస్టెంట్ దివ్య పంచాయతీ కార్యదర్శులు వెంకన్న ,సంతోష్ ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సద్దుల బతుకమ్మ కోసం ఏర్పాట్ల పరిశీలన

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలంలోని కొత్తపల్లి గ్రామంలో సద్దుల బతుకమ్మ కోసం ఏర్పాట్లను ఎంపీడీఓ శ్రీధర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన బతుకమ్మలు ఆడే చోట ట్రాక్టర్ సహాయంతో చదును చేయించి, విద్యుత్ దీపాలు, మంచి నీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని కార్యదర్శిని ఆదేశించారు. ఆయన వెంట ఎం పీవో ఫయాజ్ అలీ, పంచా యతీ కార్యదర్శి సురేందర్రావు, బిల్ కలెక్టర్ రమేష్ ఎలక్ట్రిషన్ అనిల్ ఉన్నారు.

## దుర్గాదేవి కమిటీకి రూ.5116/-ల విరాళం ఇచ్చిన మాజీ సర్పంచ్

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో నెలకొలిపిన దుర్గాదేవి కమిటీకి సోమవారం తాజా మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమపీవీరావు విరాళం అందించారు. రూ.5116/- విరాళం ను కమిటీ సభ్యులకు ఆమె అందించారు. ప్రత్యేక పూజలు నిర్వహించగా ఆమె పాల్గొన్నారు. ఓసీపీ-1 లోని దుర్గ దేవి ఆలయంలో పూజలలో మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు పాల్గొన్నారు.పూజారులు సౌమిత్రి కృష్ణమాచార్యులు, మునిగోటి. రాజేష్‌లు పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు ఉడుత శంకర్, స్థానిక నాయకులు కొప్పుల రవీందర్ రావు, సందేవేన కుమార్, ధర్మల సాయి, జక్కుల చందన్, జక్కుల మహేష్, దాసరి సుమన్, కొండు వేణు,సింగరవేని రవి, ముడుసు వంశీ, మని ఆర్టిస్ట్, చెల్కల ఆదిత్య, ధర్మల అరవింద్, ఉడుత ఎల్లయ్య పాల్గొన్నారు.

## ప్రతిభావంతులైన విద్యార్థులకు తోడ్పాటు

### - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

జిల్లాలో క్రీడలకు సంబంధించి ప్రతిభావంతులైన విద్యార్థిని విద్యార్థులకు అవసరమైన తోడ్పాటు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం ప్రతిభావంతురాలైన ఆర్చరీ క్రీడాకారిణి జి.అర్చనకు కాంపౌండ్ బో పంపిణీ చేశారు. ముత్తారం మండలం కాసర్ల గడ్డ గ్రామానికి చెందిన కుమారి జి.అర్చన గత సంవత్సరం జరిగిన జాతీయ స్థాయి ఆర్చరీ పోటీలలో మంచి ప్రతిభ కనబరిచి క్రీడల కోటాలో బాసర ట్రిపుల్ ఐటీలో సీటు సంపాదించడం జరిగింది. ఈ విద్యార్థిని ఆర్చరీ తనకు కాంపౌండ్ బో కావాలని జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు చేసుకోవడం జరిగింది.విద్యార్థిని దరఖాస్తు పరిశీలించిన జిల్లా కలెక్టర్ లక్షా 25 వేల 328 రూపాయలను మంజూరు చేస్తూ విద్యార్థినికి అవసరమైన కాంపౌండ్ బో కొనుగోలు చేసి నేడు పంపిణీ చేశారు. విద్యార్థిని భవిష్యత్తులో ఆర్చరీ లో గొప్ప క్రీడాకారిణీగా ఎదగాలని, అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు తోడ్పాటు జిల్లా యంత్రాంగం తరపున అందిస్తామని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి సురేష్,తదితరులు పాల్గొన్నారు.



# సరికొత్త ఫీచర్లతో ఎల్ఐసి పాలసీల పునః ప్రారంభం

**సూర్య, కరీంనగర్ టౌన్**

బీమా నియంత్రణ ప్రాధికార సంస్థ ఐ ఆర్ డి ఏ ఐ ఆదేశాల అనుసారంగా ఒకటి అక్టోబర్ 2024 నుంచి పాలసీదారులకు మరింత సౌకర్యవంతమైన ఫీచర్లతో సరికొత్త పాలసీలు ప్రారంభించే దిశగా భారతీయ జీవిత బీమా సంస్థ తమ పాలసీలను నేడు సరికొత్తగా ఆవిష్కరించింది. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎల్ఐసి డివిజనల్ కార్యాలయంలో సీనియర్ డివిజనల్ మేనేజర్ ఎస్ వి ప్రసాద్ రావు, రీజినల్ మేనేజర్ బ్యాంక్ అష్యూరెన్స్ శ్రీ రాజీవ్ బిశ్వాస్, రీజినల్ మేనేజర్ లీగల్ శరవనన్ లతో కలిసి ఎల్ఐసి పాలసీలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రసాద రావు మాట్లాడుతూ భారతదేశంలో బీమా అంటే ఎల్ఐసి, ఎల్ఐసి అంటే రక్షణ అని ప్రజల్లో ఒక



నమ్మకం నాటుకు పోయిందని, 68 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణంలో పాలసీదారులకు మరింత మెరుగైన సేవలు సౌకర్యాలు అందించేలా ఎల్ఐసి తమ పాలసీలను సరికొత్త ఫీచర్లతో ఈరోజు ప్రారంభించిందని వీటిని ప్రజలు మరింతగా ఆదరించాలని కోరారు. ఇదివరకట్లా కాకుండా ఇప్పుడు కేవలం ఒక సంవత్సరం ప్రీమియం కట్టిన తర్వాత కూడా పాలసీని ఎలాంటి నష్టం లేకుండా సరెండర్ చేసుకోవచ్చుని ఇది ఎంతో మేలైన ఫీచర్ అని ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా బ్యాంక్ అష్యూరెన్స్ రీజినల్ మేనేజర్ మాట్లాడుతూ కరీంనగర్ డివిజన్ పోయిన సంవత్సరము అలాగే ఈ సంవత్సరం కూడా వ్యాపారంలో మంచి ప్రగతిని సాధించిందని దీనికి బాధ్యులైన అందరిని అభినందించారు. లీగల్ రీజినల్ మేనేజర్ మాట్లాడుతూ ఎన్ని పోటీ సంస్థలు ఉన్నప్పటికీ ఎల్ఐసి ఇచ్చే నమ్మకమైన సేవ క్లెయిముల పరిష్కారంలో ఎవరు సాటి రారని అందుకే ప్రపంచంలోనే నెంబర్ వన్ సంస్థగా ఎదిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ మేనేజర్ ఎం ఆర్ కె శ్రీనివాస్, సేల్స్ మేనేజర్ రాజేష్ ఖన్నా, డివిషనల్ మేనేజర్ నారాయణరావు, రఘు, ప్రోడక్ట్ మేనేజర్ పాండురంగారావు, ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## మత్స్యశాఖ రాష్ట్ర చైర్మన్ ను సన్మానించిన సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్

**సూర్య, మంథని**



మంథని పట్టణంలోని తమ్మ చెరువులో చేప పిల్లల విడుదల కార్యక్రమానికి విచ్చేసిన మత్స్యశాఖ రాష్ట్ర చైర్మన్ మెట్టు సాయి కుమార్ ను సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ మత్స్యకారుల సంక్షేమానికి ఐటీ, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ పెండ్రి రమ – సురేష్ రెడ్డి, వైస్ చైర్మన్ శ్రీపతి బానయ్య, మత్స్యశాఖ పెద్దపల్లి జిల్లా చైర్మన్ కొలిపాక నర్సయ్య, జిల్లాడైరెక్టర్ పోతరవేన క్రాంతి కుమార్, మున్సిపల్ కౌన్సిలర్లు చొప్పకట్ల హనుమంతు, కాయిత సమ్మయ్య, గుండా విజయలక్ష్మి , నక్క నాగేంద్ర, ఏఎంసి మాజీ చైర్మన్ అజీంఖాన్, మాజీ ఎంపిటిసి పోలు శివ, నాయకులు పేరవేన లింగయ్య, సబ్బని సమ్మయ్య, అర్జున్, పాల్గొన్నారు.

## రాంలీలా వేడుకలకు ఎమ్మెల్యేను ఆహ్వానించిన ఉత్సవ కమిటీ

**సూర్య, తిమ్మాపూర్**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఎల్.ఎం.డీ కాలనీలోగల రాంలీలా మైదానం జరిగే దసరా వేడుకలకు మాన కొండూర్ శాసన సభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకు ప్రత్యేక ఆహ్వానం అందించారు. ఎల్.ఎం.డీ రాంలీలా ఉత్సవ కమిటీ కన్వీనర్ కుంట రాజేందర్ రెడ్డి, కో–కన్వీనర్ గవ్వ రాజేందర్ రెడ్డితోపాటు సభ్యులు కేతిరెడ్డి ఎల్లారెడ్డి, గూడ కమలాకర్ సోమవారం క్యాంపు కార్యాలయం లో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణను కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈనెల 12న జరగనున్న దసరా ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని, భక్తులు ఇబ్బందులు పడకుండా అవసరమైన వసతులు కల్పిస్తున్నామని ఉత్సవ కమిటీ ప్రతినిధులు ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్, మోరపల్లి రమణారెడ్డి, ఎస్ కొండల్ రెడ్డి, తుమ్మన పల్లి శ్రీనివాస్ రావు, నోముల అనిల్, అట్ల అనిల్, చిన్నబోయిన రవి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ పుట్టినరోజు వేడుకలు

**సూర్య, కరీంనగర్ టౌన్**



కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి జన్మదిన సందర్భంగా వారి నివాసంలో పలువురు కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ ఓబీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్ ఏర్పాటు చేసిన కేకును పద్మాకర్ రెడ్డి కట్ చేసి నాయకులకు పంచి ఆనందాన్ని పంచుకున్నారు, తన పుట్టినరోజు సందర్భంగా ప్రత్యక్షంగా, పరోక్షంగా శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేసినారు.ఈ కార్యక్రమాలలో డిసిసి వైస్ ప్రెసిడెంట్ మల్యాల సుజిత్ కుమార్, జిల్లా కాంగ్రెస్ నాయకులు రామిడి రాజిరెడ్డి, రామిడి తిరుపతిరెడ్డి, ముద్దం తిరుపతి, సాయిల్ల రాజ్ కుమార్, నూనె గోపాల్ రెడ్డి, దొంతి గోపి, కుంభాల రాజ్ కుమార్, పడితెపు కిషన్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక బతుకమ్మ

**- కొత్తపల్లి మాజీ ఎంపీపీ పిల్లి శ్రీలత మహేష్**

**సూర్య, కొత్తపల్లి**



తెలంగాణ రాష్ట్ర ఆత్మ గౌరవానికి ప్రతీక బతుకమ్మ పండుగ అని ప్రతి ఒక్కరు వైభవంగా ఘనంగా బతుకమ్మ వేడుకలు జరుపుకోవాలని కొత్తపెల్లి మాజీ ఎంపీపీ పిల్లి శ్రీలత మహేష్ ఒక ప్రకటనలో తెలిపారు. నేడు బావు పేటలో జరగబోయే బతుకమ్మ కార్యక్రమం ఘనంగా నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు.

## బతుకమ్మ పండుగను సుఖసంతోషాలతో జరుపుకోవాలి

**- కొత్తపల్లి మాజీ ఉప సర్పంచ్ అనుమల్ల చంద్రమౌళి**

**సూర్య, కొత్తపల్లి**



తెలంగాణ రాష్ట్ర ఆత్మ గౌరవానికి ప్రతీక బతుకమ్మ పండుగ అని ప్రతి ఒక్కరు వైభవంగా ఘనంగా బతుకమ్మ వేడుకలు జరుపుకోవాలని కొత్తపెల్లి మాజీ ఉప సర్పంచ్ అనుమల్ల చంద్ర మౌళి ఒక ప్రకటనలో తెలిపారు. నేడు కొత్తపల్లి మండలం లో పలు గ్రామాలలో జరగబోయే బతుకమ్మ కార్యక్రమం ఘనంగా నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు.

## సర్వే వివరాలు పకడ్బందీగా పొందుపరచాలి

**- అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ప్రఫుల్ దేశాయ్**

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**



జిల్లాలో డిజిటల్ ఫ్యామిలీ కార్డు సర్వేలో సేకరించిన వివరాలు పకడ్బందీగా పోర్టల్ లో పొందుపరచాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ప్రఫుల్ దేశాయ్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలో పైలట్ ప్రాజెక్టుగా చేపట్టి గ్రామాలు, వార్డుల్లో పూర్తిచేసిన సర్వే వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.జిల్లాలో కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో కరీంనగర్ రూరల్ మండలంలోని తాహెర్ కొండాపూర్, కొత్తపల్లి మున్సిపాలిటీలోని 12వ వార్డు, చొప్పదండి నియోజకవర్గం లోని సాంబయ్య పల్లి, చొప్పదండి మున్సిపాలిటీ లోని ఏడో వార్డు, మానకొండూరు నియోజకవర్గం లోని తిమ్మాపూర్ మండలం నె దునూరు, శంకరపట్నం మండలం ఆర్కండ్ల గ్రామం, హుజురాబాద్ నియోజకవర్గం లోని జమ్మికుంట మండలం పాపయ్యపల్లి, హుజురాబాద్ లోని 12వ వార్డు లో ఇటీవల సర్వే పూర్తి చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ అధికారులతో మాట్లాడారు. డేట్ ఆఫ్ బర్త్, రిలేషన్ విత్ హెచ్ఓఎఫ్, ఆధార్ వివరాలను తప్పులు లేకుండా పొందుపరచాలన్నారు.ఎడిట్ ఆప్షన్ ఉందని.. అన్ని వివరాలు జాగ్రత్తగా అప్లోడ్ చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహేశ్వర్, ఎంపీడీవోలు ఎంపీ ఓలు ఇతరులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి అనుగ్రహంతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

**- భక్తాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రణవ్**

**సూర్య, జమ్మికుంట రూరల్**



ఆంజనేయ స్వామి అనుగ్రహం, ఆశీస్సులతో హుజురాబాద్ నియోజకవర్గంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, ఈ సంవత్సరం వర్షాలు సమృద్ధిగా కురవడంతో రైతుల పంటలు సమృద్ధిగా పండాలని అంజన్నను కోరుకున్నట్లు కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ అన్నారు. సోమవారం జమ్మికుంట మండల%శీ%లోని నాగారం గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామి వారికి మకర తోరణాన్ని బహూకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నికల సమయంలో ఇక్కడికి వచ్చానని, తాను కూడా అంజన్న భక్తుడినేనని, ఎంతో మహిమాన్వితమైన ఈ ఆలయానికి మరల రావడం సంతోషాన్ని కలిగించిందని, రాబోయే రోజుల్లో ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. నాగారం నుండి ఎల్లంపల్లి వెళ్లే మట్టి రోడ్డు పూర్తిగా పాడైందని, ఈ దారి పూర్తయితే తమ ప్రాంతానికి రహదారి సమస్యలు తప్పినట్లుగా అవుతాయని, దీన్ని దృష్టిలో ఉంచుకొని రహదారి నిర్మాణానికి నిధులు కేటాయించవలసిందిగా గ్రామ ప్రజలు కోరగా, సానుకూలంగా స్పందించిన ప్రణవ్ త్వరలోనే సంబంధిత మంత్రితో మాట్లాడి రహదారి నిర్మాణానికి కృషి చేస్తానని తెలిపారు. గతంలో చెప్పినట్టుగా హుజురాబాద్ ప్రజల అభివృద్ధి బాధ్యత నాదని, ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని గడప గడపకు అందించేందుకు చర్యలు తీసుకుంటానని తెలిపారు. అనంతరం ఆలయ అర్చకులు ప్రణవ్ కు ఆశీర్వచనం అందజేశారు.

## కరపత్రిక ఆవిష్కరణ

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలం లోని కొత్తపల్లి గ్రామంలో నవజీవన్ చర్చి సంఘ పెద్దల సమక్షంలో కరపత్రికను సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రచయిత పల్లె శాంతిరాజ్ మాట్లాడుతూ పశ్చిమ ఆసియాలో జరుగుతున్న యుద్ధ నేపథ్యంలో ఇజ్రాయిల్, లెబనాన్, జోర్డాన్, సిరియా, ఇరాక్ , ఇరాన్ దేశాలలో భారతదేశ సంతతికి చెందిన హిందువులు, ముస్లింలు, క్రైస్తవులు జీవిస్తున్న సందర్భంలో వారికి రక్షణ కలిగేలా ప్రార్థనలు చేయాలని పిలుపు నిచ్చారు. ఇజ్రాయిల్ దేశంలో గతి సంవత్సరం అక్టోబర్ 7న హమాస్ జరిపిన దాడి నేటికి సంవత్సరం అయిందని తెలిపాడు. దేవుడు కేవలం యూదులకు మాత్రమే కాదని, ఆకాశంలోని సూర్యునిలా ఆయన అందరికీ దేవునిగా ఉన్నాడని కరపత్రికలో రాసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్లె రూబెన్, నాగభూషణం, కలువల జాషువా, పెరిక అజయ్ పాల్గొన్నారు.

## మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య

**సూర్య, వీణవంక**



ఆరోగ్యం బాగోలేక మద్యానికి బానిసైన యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన వీణవంక మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన మీసా వెంకటేష్ (30) గత కొద్ది రోజులుగా ఆరోగ్యం బాగోలేక చికిత్స చేయించుకున్నప్పటికీ నయం కానందున మానసికంగా కృంగిపోయి తాగుడుకు బానిసై ఈనెల 4 తేదీన ఇంట్లో ఎవరు లేని సమయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. గమనించిన మృతుని భార్య పద్మ అలియాస్ సంధ్యారాణి గమనించి వెంటనే చికిత్స నిమిత్తం కరీంనగర్ లోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించగా మృతుడు చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడని మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేయడం జరుగుతుందని ఎస్ఐ తిరుపతి తెలిపారు.

## నర్సింగాపూర్ లో భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజ

**సూర్య, వీణవంక:(9)**

దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా హరి హర క్షేత్రం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో సోమవారం భక్తిశ్రద్ధలతో భక్తులు కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు. అలాగే నేడు 108 ప్రసాదాలతో అమ్మవారికి నైవేద్యం సమర్పించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

**అన్నదాన కార్యక్రమం.....**

వీణవంక మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ఆలయం నందు అమ్మవారి ఉత్సవాల్లో భాగంగా సోమవారం అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేశారు.





నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
రాజన్నసిరిసిల్ల
మంగళవారం 8 అక్టోబర్ 2024 7

# టీచర్ అభ్యర్థులు నియామక పత్రాల పంపిణీ కార్యక్రమ హాజరుకు పటిష్ట ఏర్పాట్లు

**-జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా -డీఎస్సీ పరీక్షల ద్వారా జిల్లాలో 140 మంది టీచర్లు ఎంపిక**

**-అక్టోబర్ 9న సాయంత్రం సీఎం చేతుల మీదుగా నియామక పత్రాల పంపిణీ**

**-సిరిసిల్ల నుంచి 2 బస్సులు, వేములవాడ నుంచి 1 బస్సు ఏర్పాటు**

**-నియామక పత్రాలు పంపిణీకు తీసుకోవాల్సిన చర్యల పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

డీఎస్సీ పరీక్షల ద్వారా ఎంపికైన టీచర్ అభ్యర్థులు అక్టోబర్ 9న హైదరాబాదులో జరిగే నియామక పత్రాల పంపిణీ కార్యక్రమానికి హాజరయ్యేందుకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నియామక పత్రాలు పంపిణీ కార్యక్రమానికి అభ్యర్థుల హాజరుకు తీసుకోవాల్సిన చర్యల పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ,రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఖాళీగా ఉన్న 140 టీచర్ పోస్టులను డీఎస్సీ పరీక్షల ద్వారా ప్రభుత్వం భర్తీ చేయడం జరిగిందని, డీఎస్సీ ప్రకటించిన ఫలితాలు 1:3 రేషియో కింద అభ్యర్థుల సర్టిఫికెట్లను పరిశీలించి 140 మన అభ్యర్థులను టీచర్ పోస్టులకు ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. అక్టోబర్ 9న హైదరాబాద్ లో సీఎం రేవంత్ రెడ్డి చేతుల



మీదుగా అభ్యర్థులకు నియామక పత్రాలు పంపిణీ కార్యక్రమం ఉంటుందని, ఈ కార్యక్రవ రానికి రాజన్న సిరిసిల్ల జిల్లా నుంచి ఎంపికైన 140 మంది అభ్యర్థులు హాజరయ్యేందుకు అవసరమైన చర్యలు కట్టుదిట్టంగా తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అక్టోబర్ 9న మధ్యాహ్నం 2 గంటలకు హైదరాబాద్ లోని వేదికకు చేరుకునే విధంగా వేములవాడ నుంచి 1 బస్సు, సిరిసిల్ల జిల్లా కేంద్రం నుంచి 2 బస్సులు అభ్యర్థులతో బయలుదేరాలని, ప్రతి బస్సు కు ఒక లైసెన్ అధికారి ఏర్పాటు చేయాలని, అభ్యర్థులకు అవసరమైన వాటర్ బాటిల్స్ ,స్నాక్స్ మొదలగు సౌకర్యాలు కల్పించాలని, అభ్యర్థులకు టిఫిన్ ,లంచ్, డిన్నర్ సౌకర్యాలు పక్కాగా ఉండేలా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అభ్యర్థుల భద్రత దృష్ట్యా ప్రతి బస్సుకు ఒక పోలీసు అధికారి, ఒక ఏ.ఎన్.ఎం ఉండాలని అన్నారు. ఉదయం బస్సు ఎన్ని గంటలకు బయలుదేరుతుంది ఎక్కడి నుంచి బయలుదేరుతుంది మొదలగు సమాచారం అభ్యర్థులకు స్పష్టంగా ముందస్తుగా తెలియజేయాలని, సకాలంలో అభ్యర్థులు చేరుకునేలా చూడాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా హైదరాబాదులో జరిగే నియామక పత్రాల పంపిణీ కార్యక్రమానికి జిల్లాలో ఎంపికైన అభ్యర్థులు హాజరయ్యే విధంగా అధికారులు విధులు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ డిఇఓ రమేష్ డిఎం అండ్ హెచ్ ఓ వసంతరావు డి సి ఎస్ ఓ వసంత లక్ష్మి వేములవాడ సిరిసిల్ల ఆర్టిసి డిపో మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

## పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులను ప్రతిఘటించాలి

**- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు భాస్కర్**

**సూర్య వేములవాడ**



అమెరికా అండతోనే ఇజ్రాయిల్ పాలస్తీనా గాజా లేబనాన్ లపై వైమానిక దాడులు చేస్తుందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు భాస్కర్ అన్నారు. సోమవారం వేములవాడ నంది కమాన్ వద్ద సీపీఎం జిల్లా కమిటీ ఆద్వర్యంలో ప్ల కార్డులు సీపీఎం జెండాలు చేబూని నిరసన తెలిపారు. యుద్ధం వద్దు శాంతి ముద్దు అమెరికన్ సామ్రాజ్యవాదం నశించాలి అంటూ నినాదాలు చేశారు. అనంతరం సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ అమెరికా ప్రోద్బలంతో ఇజ్రాయిల్ వైమానిక దాడులు కొనసాగిస్తున్నదని సుమారు 50000మంది అమాయక పాలస్తీనియులను పొట్టనబెట్టుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి మూషం రమేష్, జిల్లా కమిటీ సభ్యులు ఎగమంటి ఎల్లారెడ్డి, జవ్వాజి విమల, ముక్తికాంత్ అశోక్, ఎరవెల్లి నాగరాజు, కోడం రమణ, మల్లారపు అరుణ్ కుమార్, సూరం పద్మ, గురిజాల శ్రీధర్, మల్లారపు ప్రశాంత్, శ్రీరాం సధానందం వివిధ ప్రజాసంఘాల నాయకులు అన్నల్దాస్ గణేష్, పోచమల్లు, మనోజ్,బింగి సంపత్ పాల్గొన్నారు.

## రాజన్న ఆలయంలో పలు శాఖలలో ఈవో వినోద్ రెడ్డి తనిఖీ

**సూర్య వేములవాడ**



వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి ఆలయ ఈవో కె వినోద్ రెడ్డి లడ్డూ కౌంటర్, ప్రోటోకాల్ ఆఫీస్, క్యూలైన్స్, కోడె బుకింగ్ కేంద్రాలను సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. భక్తులకు దర్శనంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండాలని ఈవో ఆలయ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. క్యూలైన్లలో వచ్చే భక్తులకు మంచినీటి సౌకర్యం, మెరుగైన వసతులు కల్పించాలని,బత్తుల పట్ల మర్యాదగా వ్యవహరించాలని సూచనలను చేశారు. ఆయన వెంట ఆలయ పర్యవేక్షకులు తిరుపతి రావు, ప్రోటోకాల్ పర్యవేక్షకులు అశోక్, ఎడ్ల శివసాయి తోపాటు తదితరులు ఉన్నారు.

## గల్ఫ్ కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**సూర్య వేములవాడ**



దుబాయ్ లో ఈటిసిఏ, గల్ఫ్ తెలంగాణ సంఘం, స్పార్క్ మీడియా ఆధ్వర్యంలో బతుకమ్మ, అబుదాబిలో టాడ్ ఆధ్వర్యంలో దసరా వేడుకలు నిర్వహి ంచగా ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడేలా పలు కార్యక్రమాలు నిర్వహించారు.గల్ఫ్ కార్మికుల కోసం తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న మేలు, గల్ఫ్ బోర్డు పై ఆది శ్రీనివాస్ చర్చించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూగల్ఫ్ కార్మికుల కు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని, దేశ విదేశాల్లో తెలంగాణ ప్రజలు ఎక్కడ ఉన్నా బాగుండాలని తెలిపారు.ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం గల్ఫ్ కార్మికుల కు ఇచ్చిన హామీ నెరవేర్చామని, ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సీఎం రేవంత్ రెడ్డికి గల్ఫ్ కార్మికుల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా గల్ఫ్ లో మరణిస్తే 5 లక్షల ఆర్థిక సహాయం అందజేస్తున్నామని, గల్ఫ్ భాధితుల కోసం ప్రత్యేకంగా ప్రజాభవన్ లో ప్రవాసి దివాస్ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.తెలంగాణ గురుకులలో గల్ఫ్ కార్మికుల పిల్లలకు సీట్లు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. గల్ఫ్ కార్మిక సమస్యలపై గత ప్రభుత్వం పట్టించుకోలేదని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ముందడుగు వేశామన్నారు.అరబ్ దేశాలలో సైతం బతుకమ్మ వేడుకలు జరపడం భావితరాలకు మనం ఇచ్చే మంచి సంస్కృతి అని కొనియాడారు.

## ముగిసిన గ్రామీణ మంచినీటి సహాయకుల శిక్షణ

**సూర్య బోయిన్పల్లి**



బోయినపల్లి రైతు వేదికలో నాలుగు రోజులపాటు గ్రామీణ మంచినీటి సహాయకులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు మొదటి రోజు చేతిపంపు రిపేరింగ్ ఎలా చేయాలి? రెండవ రోజు నీటిలో నాణ్యత లవణాలు గురించి మూడవరోజు పంపుసెట్లు రిపేరింగ్ గురించి మోటార్లగురించి నాల్గవ రోజు పైప్లైన్లు ఎలా బిగించాలి. గేటువాళు ఎలా బిగించాలి. వాటి గురించి శిక్షణ ఇవ్వడం జరిగింది శిక్షణతో పాటు ప్రశంస పత్రాన్ని కూడా అందజేశారు మండలంలో మంచినీటి సరఫరా సహాయకులు మాట్లాడుతూ ఈ శిక్షణలో పాల్గొన్నందుకు చాలా సంతోషంగా ఉంది అని అన్నారు మాకు భోజనం పెట్టి అన్ని రకాల శిక్షణ ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో మిషన్ భగీరథ డిఈ ప్రేమ్ చందు , ఏఈ అభిషేక్ రావు మిషన్ భగీరథ హెల్పర్స్ 23 గ్రామాల మంచినీటి సహాయకులు పాల్గొన్నారు.

## రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల పట్టణ రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు అంబరాన్నంటాయి. రంగురంగుల పూలతో బతుకమ్మలను తయారు చేసి ఆటలు ఆడారు. సిరిసిల్ల పట్టణ రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగ సంబరాలు స్థానిక వెంకటేశ్వర స్వామి గుడి వద్ద ఘనంగా నిర్వహించారు. పట్టణ రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు మడుపు విజయ్ భాస్కర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిధిలుగా సిరిసిల్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెల్ముల స్వరూప తిరుపతి రెడ్డి,జిల్లా రెడ్డి మహిళా సంక్షేమ సంఘం అధ్యక్షురాలు నేవూరి మమత వెంకట్ రెడ్డి,ప్రముఖ దంత వైద్యురాలు దోర్నాల జ్యోతి శ్యాంసుందర్ రెడ్డి,రాజన్న సిరిసిల్ల జిల్లా రెడ్డి సంఘం ఉపాధ్యక్షురాలు మడుపు ప్రమోద నవీన్ రెడ్డి,సంయుక్త కార్యదర్శి దుంద్ర జలజ నరసింహారెడ్డి హాజరై మాట్లాడుతూ పూలనే దైవంగా భావించి పూజించే అరుదైన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని, మన తెలంగాణ ఆడబిడ్డలకు బతుకును ఇచ్చే పండగా బతుకమ్మ పండుగ సంబరాలను పెద్ద ఎత్తున, వైభవంగా ఏర్పాటు చేసిన పట్టణ రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్ష కార్యవర్గ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియచేసారు.అందంగా పేర్చిన బతుకమ్మలకు ప్రథమ,ద్వితీయ,తృతీయ ప్రోత్సాహక బహుమతులు అందించారు.రెడ్డి మహిళలందరూ ఆట పాటలతో కార్యక్రమాన్ని హోరెత్తించారు. అనంతరం బతుకమ్మలను మానేరు నది తీరంలో నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమంలో సిరిసిల్ల పట్టణ రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు మడుపు విజయ్ భాస్కర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి పాతూరి సంజీవ రెడ్డి, కోశాధికారి మాధవరెడ్డి గారి మహేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు పీచు మల్లారెడ్డి, నూనే శ్రీనివాస్ రెడ్డి,మహిళా ఉపాధ్యక్షురాలు చల్ల సువర్ణ లక్ష్మారెడ్డి, కార్యనిర్వహక కార్యదర్శి మడుపు నవీన్ రెడ్డి, సంయుక్త కార్యదర్శులు రజిత రాంరెడ్డి,ఐరెడ్డి కవిత ప్రవీణ్ రెడ్డి,కార్యవర్గ సభ్యులు కొండం లక్ష్మారెడ్డి,మందాడి రత్నాకర్ రెడ్డి,కట్ట వింద్యారాణి జయసింహారెడ్డి,మందాడి పుష్పా ఇంద్రసేనారెడ్డి, గౌరవ సలహాదారు మందాడి శ్రీనివాస్ రెడ్డి,రెడ్డి సంఘం సభ్యులు,మహిళలు పాల్గొన్నారు.

## సిరిసిల్ల గ్రంథాలయ చైర్మన్ గా నాగుల సత్యనారాయణ

**సూర్య సిరిసిల్ల టౌన్**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నామినేటెడ్ పోస్టుల భర్తీలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా గ్రంధాలయ చైర్మన్ గా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ జిల్లా అధ్యక్షుడు నాగుల సత్యనారాయణ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నేతలు వారి నియామకం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

**సూర్య సిరిసిల్ల టౌన్**



దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరుగుతున్నాయి.పలు మండపాల వద్ద కుంకుమ పూజలు అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహిస ్తున్నారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో దసరా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి.సిరిసిల్ల పట్టణంలోని సుభాష్ నగర్,మార్కండేయ వీధి,వెంకంపేట,సుందరయ్య నగర్,నెహ్రూ నగర్,బివై నగర్,శాంతినగర్ వార్డులలో నెలకొల్పిన దుర్గామాత మండపాల భక్తుల తాకిడి కనిపించింది.భక్తులు భారీగా తరలివచ్చి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు.మహిళలు భారీగా తరలివచ్చి దుర్గామాతకు ఓడి బియ్యం,చీరలు సమర్పించారు.గాంధీనగర్ దుర్గామాత మండపం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఇట్టి అన్నదాన కార్యక్రమాన్ని స్థానిక కౌన్సిలర్ గుండ్లపల్లి నీరజ పూర్ణచందర్ ప్రారంభించారు.

## దుర్గామాతకు పూజలు

**సూర్యకోనరావుపేట**



కోనరావుపేట మండలం కొలనూరు, ధర్మారం గ్రామాల్లో దుర్గామాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గామాతకు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఐదవ రోజు అమ్మవారు మహాలక్ష్మీ రూపంలో దర్శనమిచ్చారు. అమ్మవారిని నూతన వస్త్రాలతో,రంగురంగుల పూలతో అలంకరించి వేదమంత్రాలతో ప్రత్యేక పూజలు చేశారు.మహిళలు అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహించి,మొక్కులు చెల్లించుకుని నైవేద్యం సమర్పించారు.ఈ సందర్భంగా కొలనూర్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు.

# నేడే ఎములాడ ఏడొద్దుల 'సద్దుల బతుకమ్మ'

**- మున్సిపల్ ఆధ్వర్యంలో రూ.29 లక్షలతో అన్ని ఏర్పాట్లు - పోలీస్ శాఖ భారీ బందోబస్తు - హాజరుకానున్న ప్రముఖులు**

**సూర్య వేములవాడ**

వేములవాడ పట్టణంలో ఏడు రోజులకే సద్దుల బతుకమ్మ వేడుకలు నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తున్న ఆచారం. ఎప్పటిలాగే ఈ సంవత్సరం కూడా వేములవాడలో నిర్వహించే సద్దుల బతుకమ్మ వేడుకలకు మున్సిపల్ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. రూ. 29 లక్షలు ఖర్చు చేసి మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పండగ గొప్పతనం ఉట్టి పడేలా ఏర్పాట్లు చేశారు. పట్టణంలోని మూలవాగు వద్ద సద్దుల బతుకమ్మ వేడుకలకు ముస్తాబు చేశారు. రాష్ట్రంలోని మిగతా ప్రాంతాలకు భిన్నంగా వేములవాడలో ఏడు రోజులకే సద్దుల బతుకమ్మ వేడుకలు జరుపుకోవడం అనాదిగా వస్తున్న ఆనవాయితీ కాబట్టి అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారు. శ్రీ రాజరాజేశ్వర స్వామి కొలువైన వేములవాడలో ఏడు రోజులకే సద్దుల బతుకమ్మను నిర్వహిస్తారు. పుట్టినింటికి మెట్టినింటికి అనుసంధానంగా శ్రీ రాజరాజేశ్వరి దేవి కొలువైన వేములవాడ పుణ్యక్షేత్రంలో మాత్రమే రెండు రోజుల ముందుగా సద్దుల బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తారు. వేడుకల్లో ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నిర్వహిస్తున్నారు.

**- ఏడొద్దుల 'సద్దుల బతుకమ్మ' ప్రత్యేకత**

వేములవాడలో నేడు సద్దుల బతుకమ్మ వేడుకలు నిర్వహించుకునే ఆడబిడ్డలు తర్వాత తమ పుట్టినీల్లు, మెట్టునిండ్లకు వెళ్లి అక్కడ సైతం సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించుకుంటారు. అమ్మవారు కొలువైన పుణ్యక్షేత్రం కాబట్టి రెండు రోజుల ముందే సద్దుల బతుకమ్మ వేడుకలను నిర్వహించి ఆ తల్లిని పూజిస్తారు. కేవలం ఇది వేములవాడ పట్టణంలో మాత్రమే కనిపిస్తుంది. చుట్టుపక్కల గ్రామాలను యధావిధిగా తొమ్మిది రోజులకు బతుకమ్మ ఆడతారు. ఇక నేడు (మంగళవారం) జరగనున్న సద్దుల బతుకమ్మ వేడుకలకు మూలవాగు వద్ద అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. బతుకమ్మ తెప్ప వద్ద ఫ్లడ్ లైట్లు, బ్యారికేడింగ్, స్వాగత తోరణాలు ఏర్పాటు చేశారు. బతుకమ్మ ఆడుకునేందుకు వచ్చే మహిళలకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని చర్యలు చేపట్టారు.

**- మున్సిపల్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు**

మూల వాగు బతుకమ్మ తెప్ప వద్ద మహిళలు ఆడుకునే విధంగా మున్సిపల్ సిబ్బంది. గ్రౌండ్ ను చదును చేశారు. దారి పొడవునా ఎల్ఈడి లైట్లతో పాటు వారు ఆడుకునే ప్రదేశాల్లో విద్యుత్ లైట్లు ఏర్పాటు చేశారు. ఒక వేళ విద్యుత్ అంతరాయం ఏర్పడితే దానికి అనుగుణంగా జనరేటర్లను సైతం ఏర్పాటు చేయడం జరిగింది.



మహిళలు ప్రశాంతంగా ఆడుకునేందుకు మున్సిపల్ తరఫున అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని మున్సిపల్ అధికారులు తెలిపారు.

**- హాజరుకానున్న ప్రముఖులు**

వేములవాడ పట్టణంలోని మూల వాగు బతుకమ్మ తెప్ప వద్ద జరిగే సద్దుల బతుకమ్మ పండుగ వేడుకలకు రావాల్సిందిగా కేంద్రమంత్రి ఎంపీ బండి సంజయ్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ లను వారి కార్యాలయాలలో పాలకవర్గ సభ్యులతో కలిసి పూల మొక్కలు అందించి సద్దుల బతుకమ్మ వేడుకలకు హాజరవ్వాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రామతీర్థపు మాధవి, వైస్ చైర్మన్ బింగి మహేష్, కౌన్సిలర్లు, ఏఈ నరసింహ స్వామి కోఆప్షన్ సభ్యులు, సానిటరీ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్, నాయకులు ప్రతాప రామకృష్ణ, పుల్కం రాజు, నామాల లక్ష్మీరాజం మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిశీలించి పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ పమేలా సత్పతి.. సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. పలు అర్జీలను అక్కడికక్కడే పరిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాటా ్లడారు. ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీ కిరణ్ (రెవిన్యూ), ప్రఫుల్ దేశాయ్(స్థానిక సంస్థలు), మున్సిపల్ కమిషనర్ చాహత్ భాజ్ పాయ్, డీఆర్ఓ పవన్ కుమార్, తో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని మండలాల అధికారులకు సూచించారు. ప్రజావాణిలో రెవెన్యూ, పెన్షన్, భూ సమస్యలు, ఇతర సమస్యల పరిష్కారం కోసం మొత్తం 169 వినతులు వచ్చాయి. కార్యక్రమంలో ఆయా శాఖల జిల్లా ఉన్నతాధికారులు, తహసీ ల్దార్లు, సిబ్బంది పాల్గొన్నారు.



# క్రీడలతో మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది

**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ - పోలీస్ అన్యువల్ స్పోర్ట్స్ మీట్ ప్రారంభించిన ఎస్పి**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

క్రీడలతో మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు సోమవారం సిరిసిల్ల పట్టణంలోని మినీ స్టేడియంలో నిర్వహించిన రెండవ పోలీస్ అన్యువల్ స్పోర్ట్స్ మీట్ 2024 ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ 24 గంటలు విధి నిర్వహణలో ఒత్తిడికి గురయ్యే పోలీసులకు క్రీడలు ఎంతో ఉత్సాహాన్నిస్తాయ న్నారు. క్రీడల వల్ల సాటి ఉద్యోగులతో స్నేహ సంబంధాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. జిల్లాలో రెండవ సారి స్పోర్ట్స్ మీట్ ఏర్పాటు చేయడం జరిగిందని,ఈ మీట్ లో పోలీస్ అధికారులు, సిబ్బంది ఉత్సాహకంగా పాల్గొని క్రీడా స్ఫూర్తిని చేటాలన్నారు. ఆటల్లో గెలుపు ఓటము లనేవి సహజమేనని, గెలుపు ఓటముల కన్నా కంటే టీమ్ స్పిరిట్ గొప్పదన్నా రు. అధికారులకు, సిబ్బంది ప్రతి ఒక్కరికి డ్యూటీ,ఫ్యామిలీ ఒత్తిడి ఉంటుందని క్రీడలు ఆడటం వలన మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వంతో పాటుగా ఆరోగ్యంగా ఉంటా రన్నారు. పోలీస్ విభాగంలో విధినిర్వహణలో క్రీడలు,యోగ అనేవి ఎంతో అవసరమైనవన్న ఎస్పి అందరూ క్రీడలు, యోగ నిత్యా జీవితంలో అలవాటుగా మార్చుకోవాలని సూచించారు. విధి నిర్వహణలో భాగంగా పోలీసులు ఎంతో కఠినమైన పరిస్థితి ఎదుర్కొన వలసి వస్తుందని శారీరకంగా దృఢంగా ఉండ టానికి క్రీడలు ఎంతగానో ఉపయోగప డతాయని పేర్కొన్నారు. మూడు రోజుల పాటు జరిగే ఈ క్రీడా పోటీలో డి ఎ ఆర్ హంటర్, సిరిసిల్ల స్ట్రైకెర్స్,వేములవాడ విక్టర్స్, వేములవాడ రుద్రస్,






సిరిసిల్ల సోల్జర్స్, డి ఏ ఆర్ రేంజర్స్ జట్ల మధ్య క్రికెట్, షటిల్ బ్యాట్మెంటన్, వాలీబాల్, బాస్కెట్ బాల్, కబడ్డీ, తగ్గాఫర్, హై జంప్, లాంగ్ జంప్, షాట్ పుట్, డిస్కస్ త్రో, జవలిన్ మరియు అథెలిటిక్స్ క్రీడలు జరగనున్నాయి. క్రీడా పోటీల ప్రారంభోత్సవం సందర్భంగా ఎస్పీ అధికారులు , సిబ్బందితో కలసి షటిల్,కబడ్డీ, వాలిబల్ ఆడి అందరిని ఉత్సాహపరి చారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ లు కృష్ణ, మొగిలి, శ్రీనివాస్, వీరప్రసాద్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు,శ్రీనివాస్, ఆర్.ఐ లు మధుకర్, రమేష్,ఎస్.ఐ లు,వ్యాయమ ఉపాధ్యా యులు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

**- కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ప్రజా సమస్యలను ప్రాధాన్య తనిస్తూ సత్వరమే పరిష్కరిం చాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం జిల్లా సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు శ్యామ్ ప్రసాద్ లాల్,అరుణశ్రీ తో కలిసి కలిసి పాల్గొన్నారు. ప్రజావాణి కార్యక్రమానికి వచ్చిన ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి సంబంధిత శాఖలకు జిల్లా కలెక్టర్ కేటాయించి ప్రజల సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని ఆదేశించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (14 ) దరఖాస్తులు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దసరా కానుకగా నేతన్నలకు యార్న్ డిపో మంజూరు

**- చేనేత కార్మికుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం - కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి వెలిచాల రాజేందర్ రావు**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

సిరిసిల్ల నేత కార్మికులు గత 30 ఏళ్లుగా ఎదురు చూస్తున్న యార్న్ డిపో దసరా కానుకగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిందని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. వేములవాడలో యార్న్ డిపో మంజూరు తో సిరిసిల్లలో వేలాది మంది కార్మికులకు ప్రయోజనం కలుగనుందని ఉందని తెలిపారు. సోమవారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ సిరిసిల్ల నేత కార్మికుల 30 ఏళ్ల కల కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చిందని పేర్కొన్నారు. గత బిఆర్ఎస్ పాలకులు సిరిసిల్లలో యార్న్ డిపో ఏర్పాటు చేస్తామంటూ ప్రగల్బాలు పలికారని మండిపడ్డారు. మాజీ ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ ఆ విషయాన్ని ఏమాత్రం పట్టించుకోలేదని ఆరోపించారు. యార్న్ డిపో మంజూరు చేయిం చలేక పూర్తిగా వైఫల్యం చెందారని విమర్శి ంచారు. నేత కార్మికుల కష్టాలను చూసి రాష్ట్ర ముఖ్యమంత్రి వారి సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. అలాగే విద్యుత్ బిల్లుల బకాయిని కూడా తీర్చారని తెలిపారు. గత బిఆర్ఎస్ పాలకులు 10 ఏళ్ల కాలంలో సాధించినది కాంగ్రెస్ ప్రభుత్వం పది నెలల్లోనే యార్న్ డిపో మంజూరు చేసి నేత కార్మికుల కల నెరవేర్చిందని స్పష్టం చేశారు. నేత కార్మికుల కు టెస్కో ఆధ్వర్యంలో క్రెడిట్ పై యార్న్ ను



ఇవ్వడంతో పాటు ఉత్పత్తి అయిన వస్త్రాన్ని సైతం టెస్కోనే కొనుగోలు చేయనుందని తెలిపారు. దీంతో ఈ రంగంపై ఆధారపడి జీవిస్తున్న వేలాది మంది కార్మికులకు ఎంతో లాభం కలుగుతుందని వెలిచాల రాజేందర్ రావు హర్షం వ్యక్తం చేశారు. వేములవాడ కేంద్రంగా యార్న్ డిపో మంజూరు చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, ఇందుకు ప్రత్యేకంగా కృషి చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తో పాటు ఎమ్మెల్యేలకు వెలిచాల రాజేందర్ రావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# వైభవంగా దుర్గా భవానీ నవరాత్రోత్సవాలు

**- లలిత త్రిపుర సుందరీ అలంకరణలో అమ్మవారు.**

**సూర్య కొత్తపల్లి**



కరీంనగర్ మండలం నగునూర్‌లోని శ్రీదుర్గాభవానీ ఆలయంలో దుర్గాభవానీ నవరాత్రులు వైభవంగా ప్రారంభమైనాయి. ఐదోవ రోజైనా సోమవారం దుర్గాభవానీ అమ్మవారు లలిత త్రిపుర సందరీ అలంకరణలో కామేశ్వరుడి వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు, ఆలయ ధర్మాధికారి పురాణం మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక హారతులిచ్చి పూజలు నిర్వహించారు. అమ్మవారి దీక్షదారులకు, భక్తులకు అన్నప్రసాధ వితరణ చేసారు, మహిళలు అమ్మవారిని దర్శించుకుని చీరేసారే పెట్టి ఓడిబియ్యం పోసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ పూజల్లో ఆలయ ఫౌండర్ చైర్మెన్ వంగల లక్ష్మన్, ఆలయ కమిటి బాధ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# సింగరేణి సంస్థకు ఉద్యోగుల సంక్షేమమే ముఖ్యం

## - సెక్టార్-3 డిస్పెంసరి క్యాజువాలిటీ బ్లాక్‌ను ప్రారంభించిన జీఎం సూర్యనారాయణ

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థకు ఉద్యోగుల సంక్షేమమే ముఖ్యమని ఆర్జీ-2 జిఎం ఎల్.వి.సూర్యనారాయణ అన్నారు. ఆర్జీ-2 ఏరియా పరిధిలోని సెక్టార్-3 డిస్పెన్సరీ నందు 8 ఇంక్లైన్ కాలనీ ఉద్యోగుల మరియు వారి కుటుంబ సభ్యుల అత్యవసర వైద్య సేవల దృష్ట్యా అధునాతన వైద్య పరికరాలతో నూతనంగా 10 పడకలతో ఏర్పాటు చేసిన క్యాజువాలిటీ బ్లాక్‌ను సోమవారం జిఎం ఎల్.వి.సూర్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా జీఎం ఎల్.వి.సూర్యనారాయణ మాట్లాడుతూ అత్యవసర వైద్య సేవల కోసం ఏరియా హాస్పిటల్ గోదావరి ఖని కు వచ్చే అవసరాన్ని తగ్గిస్తూ అన్ని సదుపాయాలతో క్యాజువాలిటీ బ్లాక్ ను ఏర్పాటు చేసుకోవడం జరిగిందని, సంస్థ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం ఛార్జ్ తీసుకున్న తర్వాత వైద్య సదుపాయాలు మెరుగుపరచడం కోసం అన్నీ ఆసుపత్రులలో అధునాతన పరికరాలు, సదుపాయాలు కల్పించడం కోసం దృష్టి సారించారని అన్నారు. ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యుల సంక్షేమం కోసం ఏతైన వెచ్చించి ఖర్చు చేస్తుందని వారు అన్నారు. ఏరియా హాస్పిటల్ లో అత్యవసర వైద్య సేవల కోసం దూరాన్ని తగ్గిస్తూ అలాగే మెరుగైన వైద్యం అందుబాటులోనే లభించే విధంగా వసతులు కల్పించడం జరిగిందని వారు అన్నారు. అలాగే ఈ సందర్భంగా ఆధునీకరించిన ఫిజియోథెరపీ సెంటర్ ను కూడా ఏరియా జనరల్ మేనేజర్ ఎల్.వి.సూర్య నారాయణ చేతుల మీదుగా ప్రారంభించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏరియా హాస్పిటల్ ఏసిఏంఓ డా.కిరణ్ రాజ్ కుమార్, ఏఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ జిగురు రవీందర్, సిఏంఓఏఐ ప్రతినిధి సుగుణకర్, డిజిఎం(పర్సనల్) ఎస్.అనిల్ కుమార్, మెడికల్ సూపరింటెండెంట్ డా. మహిపాల్, సివిల్ డిజిఎం ధనుంజయ, ఫైనాన్స్ డిజిఎం వెంకట రామచంద్ర, ఏరియా సర్వే అధికారి బుక్య దేశాయ్, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, సీనియర్ ఎస్టేట్స్ అధికారి జె.సునీత, డా. వెంకటేశ్వర్లు, డా.చంద్ర శేఖర్, పారా మెడికల్ సిబ్బంది, ఏరియా సేవా మహిళలు, పాల్గొన్నారు.

# యోగాలో ప్రతిభ కనబరిచిన విద్యార్థి


**సూర్య-కోరుట్ల**




గత మూడు రోజుల క్రితం హైదరాబాదు నగరంలో జరిగిన ఐదు రాష్ట్రాల యోగ విన్యాసాల పోటీలో కోరుట్ల పట్టణంలోని అంబేద్కర్ నగర్ ప్రాంతానికి చెందిన సామల సత్యం-వసుంధర కుమారుడు నవనీత్ కోరుట్ల పట్టణంలోని కల్లూరు రోడ్డులో గల ప్రభుత్వ గురుకుల పాఠశాలలో 6 వ తరగతి చదువుతున్నాడు. ఐదవ తరగతి నుండి యోగా శిక్షణ పొంది అనేక యోగ ఆసనాలు వేసి అందరి మన్ననలను పొందాడు. తాజాగా ఐదు రాష్ట్రాల కు సంబంధించిన యోగ పోటీలు హైదరాబాదులో నిర్వహించగా నవనీత్ ఆయన ప్రతిభను కనబరిచారు. ఈ సందర్భంగా ప్రశంస పత్రాన్ని అందజేశారు.నవనీతు జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. గురుకుల పాఠశాలలోని యోగా గురువు అజయ్, ప్రిన్సిపాల్ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు నవనీత్ ను ప్రత్యేకంగా అభినందించారు.

# సెయింట్ జార్జ్-CBSE విద్యార్థుల ఢిల్లీ పర్యటన

**సూర్య, కొత్తపల్లి**



కరీంనగర్‌లోని సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాల(%జదీూజు%) విద్యార్థులకు సెప్టెంబర్ 30 నుండి అక్టోబర్ 7వ తేదీ వరకు ఢిల్లీ పర్యటన అందించింది. భారత గేట్, కుతుబ్ మీనార్, రెడ్ ఫోర్ట్, తాజ్ మహల్ ,ఆగ్రా ఫోర్ట్ , అమృత్సర్, జలియన్ వాలాబాగ్, శ్రీకృష్ణ జన్మస్థానం, పంజాబ్ లోని గోల్డెన్ టెంపుల్, వాగ్ బార్డర్, చండీఘర్లోని రాక్ గార్డెన్, బిర్లా మందిర్, ఇండియా-పాకిస్తాన్ బార్డర్, దయాల్ బాగ్ సందర్శన. సైన్స్ మ్యూజియం, ప్లానెటోరియంలో విద్యాపరమైన అనుభవం. ఢిల్లీ రచ్చ రవళలు, షాపింగ్ అనుభవం.ఈ కార్యక్రమంలో భాగంగా చైర్మన్ డా.పి.ఫాతిమా రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు చారిత్రక అవగాహన, సాంస్కృతిక ప్రశంసలను పెంపొందించడం, విద్యార్థుల మధ్య జట్టుకృషి, సామరస్యాన్ని పెంపొందిస్తాయని, ఈ పర్యటనలో పాల్గొన్నటువంటి మల్లారెడ్డి సురేందర్ మాధవి ,శ్రీనాథ్ గార్లని అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ భార్గవ్ , నిరంజన్,వైస్ ప్రిన్సిపాల్ ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

# ఘనంగా దుర్గమ్మ బోనాలు

**సూర్య కోరుట్ల టౌన్**

పట్టణంలోనీ ఆయా దుర్గాదేవి మండపాల వద్ద సోమవారం రాత్రి మహిళలు ఘనంగా బోనాలను అమ్మవారికి సమర్పించారు. డప్పు, చప్పులు పోతురాజుల,పులి వేషధారణలతో పట్టణంలోని పుర వీధుల గుండా మహిళలు మంగళహారతులతో, బోనం నెత్తిన పెట్టుకొని ఊరేగింపుగా వెళ్ళి అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. పోతరాజుల విన్యాసాలు, పులి వేషధారణ చూపరులను ఆకట్టుకున్నాయి.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**సూర్య ముస్తాబాద్**



కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి ఆధ్వర్యములో25 బాధిత కుటుంబాలకు సిఎంఆర్ ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందించి వారికి అండగా ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు గజ్జెల రాజు,వెలుముల రాంరెడ్డి, కొండము రాజిరెడ్డి,బాల్ రెడ్డి,తలారి నర్సయ్య,రంజాన్ నరేష్,మీరుదొడ్డి బాను ,కొప్పు రమేష్,నయాక్, గాంత రాజు,గన్నే బాను,తుపాకుల శ్రీనివాస్, రాం చంద్రారెడ్డి,ప్రతాపరెడ్డి,నల్ల బుచ్చయ్య ,పోతారం నవీన్,కొట్టురి నవీన్ పొత్తరం,వంశి గౌడ్,తలారి నర్సయ్య,కొండయ్య,తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఉద్యోగులను చల్లగా చూడమ్మా

## - ఆర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకరరావు

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో పనిచేసే ఉద్యోగులను చల్లగా చూడమ్మా అని ఆర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకరరావు అన్నారు. ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-1 ప్రాజెక్ట్ లోని బేస్ వర్క్ షాప్ నందు దుర్గాదేవి నవరాత్రులు సందర్భంగా అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జీఎం నరేంద్ర సుధాకర రావు విచ్చేసి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. తదనంతరం అర్చన, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమం లో యాక్టింగ్ ప్రాజెక్ట్ అధికారి గుంజపడుగు రఘుపతి, డిజిఎం ఉదయ్ హరిజన్,ప్రాజెక్ట్ ఇంజనీర్ ఉదయ్ భాస్కర్, హెచ్ఓడి జివి.సత్యనారాయణ, ఇతర అధికారులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనం చెట్టుకు ఢీకొని వ్యక్తి మృతి

**సూర్య ,ఎండపల్లి**



మండలంలోనీ గుల్ల కోట గ్రామ పరిధిలో ద్వి చక్ర వాహనం చెట్టుకు ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది, ఎస్సై ఉమా సాగర్ తెలిపిన వివరాల ప్రకారం పెద్దపల్లి జిల్లా మండలం గౌరెడ్డి పేట గ్రామానికి చెందిన మృతుడు కాసర్ల సాయికుమార్ తండ్రి అంజయ్య, ఆదివారం రోజున గుల్ల కోట గ్రామానికి చెందిన తన స్నేహితుడు పాలకుర్తి సాగర్ ద్వి చక్ర వాహనం పై చేర్చి ఇంటికి తిరిగి వెళుతున్న క్రమంలో గుల్లకోట ఐకెపి సెంటర్ సమీపంలో, రాత్రి తన ద్వి చక్ర వాహనం టిఎస్ 22 జి 3948 గల వాహనం పై వస్తూ చెట్టుకు బలంగా ఢీకొనడంతో లోపల శరీర భాగాలు దెబ్బ తినడంతో అక్కడికక్కడే మృతి చెందాడని. మృతిని తండ్రి కాసర్ల అంజయ్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పంచనామ నిర్వహించి మృత దేహాన్ని శవ పరీక్ష కొరకు పంపగా పోస్టుమార్టం అనంతరం డాక్టర్లు మృతుడు బండితో బలంగా చెట్టుకు ఢీకొనడంతో కడుపు లోపల భాగాలు దెబ్బ తినడంతో చనిపోయినాడనీ నిర్ధారించినారు.అని ఎస్సై ఉమా సాగర్ తెలిపారు.

# లాభాల బోనస్ అత్యధికంగా అందుకున్న అధికారులు, కార్మికులు వీరే

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ లో యాజమాన్యం అందిస్తున్న లాభాల బోనస్ అత్యధికంగా అందుకున్న అధికారులు, కార్మికుల వివరాలు ఈ విధంగా ఉన్నాయి. అధికారులు మణుగూరు డివిజన్ కొండాపురంలో పనిచేస్తున్న అడిషనల్ మేనేజర్ బి.వెంకటేశ్వర్లు (333 మస్టర్లు) రూ.3,04,124.13/-, ఆర్జీ-2 డివిజన్ ఏంఆర్ఎస్ లో జిఎం గా పనిచేస్తున్న కే.శ్రీనివాస్ రెడ్డి (334) రూ.2,99,874.93/-, శ్రీరాంపూర్ డివిజన్ ఆర్ కె-5 ఇంక్లైన్ లో డిప్యూటీ జీఎంగా పనిచేస్తున్న మొహమ్మద్ అబ్దుల్ ఖాదిర్(340) రూ.2,99,358.10/-, శ్రీరాంపూర్ డివిజన్ ఆర్ కెఎన్ టి ఇంక్లైన్ లో ఎస్ఓఏంగా పనిచేస్తున్న ఎనగందుల స్వామి రాజు(333) రూ.2,94,724.17/-, ఆర్జీ-2 డివిజన్ సేఫ్టీ లో డిప్యూటీ జిఎం గా పనిచేస్తున్న ఎస్.సంతోష్ కుమార్(341) రూ.2,87,475.82/-, కార్మికులు శ్రీరాంపూర్ డివిజన్ ఎస్ఆర్ పి-1 ఇంక్లైన్ లో పనిచేస్తున్న అసం శ్రీనివాస్(304) రూ.3,24,150.55/-, మందమర్రి డివిజన్ కేకే-5 ఇంక్లైన్ లో పనిచేస్తున్న కుమ్మరి జెస్సి రాజ్(298)రూ.3,10,432.70/-, శ్రీరాంపూర్ డివిజన్ ఆర్ కే-5 ఇంక్లైన్ లో పనిచేస్తున్న అతికం శ్రీనివాస్(304) రూ.3,01,507.27/-, ఆర్ కెఎన్ టి ఇంక్లైన్ లో పనిచేస్తున్న తుమ్మలపల్లి శ్రీనివాస్ రావు(337) రూ.3,00,532.23, ఎస్ఆర్ పి-1 ఇంక్లైన్ లో పనిచేస్తున్న మేడం తిరుపతి(293) రూ.3,00,053.90/-, ఆర్ కెఎన్ టి ఇంక్లైన్ లో పనిచేస్తున్న కర్నె వెంకటేశం (330) రూ.2,96,282.25/-, ఆర్ కే-5 ఇంక్లైన్ లో పనిచేస్తున్న బండారి శ్రీనివాస్(291)రూ.2,92,069.98/-, ఆర్ కె-7 ఇంక్లైన్ లో పనిచేస్తున్న దుర్గం తిరుపతి(295)రూ.2,91,005.95/-, ఆర్జీ-2 డివిజన్ పరిధిలోని వకిలపల్లి లో పనిచేస్తున్న ఏ.వంశీ కృష్ణ(306)రూ.2,89,943.82/-, శ్రీరాంపూర్ డివిజన్ ఆర్ కె-6 ఇంక్లైన్ లో పనిచేస్తున్న బర్ల మహేందర్(308) రూ.2,88,793.75/-లు బోనస్ అందుకున్నారు.

# దుర్గామాతను దర్శించుకున్న జైపూర్ ఏసీపీ

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని జోన్-1లోని దుర్గామా తను జైపూర్ ఏసీపీ ఆరె.వెంక టేశ్వర్లు దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ యావత్ తెలంగాణ రాష్ట్ర ప్రజలు ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో, సుఖ సంతోషాలతో ప్రజలందరూ ఉండాలని మనస్ఫూర్తిగా దుర్గామాతను వేడుకోవడం జరిగింది. దుర్గామాత కమిటీ సభ్యులు జైపూర్ ఏసీపీ ఆరె.వెంకటేశ్వర్లు ఘనంగా శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీటీసీ కొప్పుల గణపతి, రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కండే పోషం, జోన్-1 దుర్గామాత కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరూ చట్టాలను గౌరవించాలి

## - మంథని కోర్టు మెజిస్ట్రేట్ స్వాతి గౌడ్

**సూర్య, సెంటినరీ కాలనీ**




ప్రజలందరూ చట్టాలను గౌరవించాలని మంథని జే. ఎఫ్.సీ.ఎమ్ కోర్టు మెజిస్ట్రేట్ స్వాతి గౌడ్ అన్నారు. రామగిరి మండలం బేగంపేట గ్రామంలో సోమవారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు అందరు చట్టాన్ని గౌరవించాలని, మనకు ఉన్న పలు చట్టాల గురించి అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ చట్టానికి లోబడి ప్రవర్తించాలని కోరారు. చట్టాలను ఎవరు అతిక్రమించి భవిష్యత్తు ను పాడు చేసుకోవద్దని కోరారు. యువత చెడు అలవాట్లకు బానిసలు అయి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో మంథని సిఐ బొల్లంపెల్లి రాజు, రామగిరి ఎస్సై పెట్టం చంద్రకుమార్, బార్ అసోసియేషన్ వైస్ చైర్మన్ రఘోత్తమరెడ్డి, న్యాయవాదులు శశిభూషణ్ కాచే, బండ మాధురి, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిని అగ్రగామిగా నిలపడమే మా లక్ష్యం



- విదేశీ కంపెనీలతో సింగరేణి ఉమ్మడి భాగస్వామ్యం - నూతన రంగాల్లోకి ప్రవేశం
- సింగరేణి ఉద్యోగులకు రూ. 796 కోట్ల లాభాల వాటా పంపిణీ కార్యక్రమంలో
- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు
- ఈ నెలలో లాభాల వాటా, దీపావళి బోనస్ లు, పండుగ అడ్వాన్స్ లు కలిపి రూ. 1261 కోట్ల చెల్లింపు
- సింగరేణి చరిత్రలోనే అత్యధికం

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సాధిస్తున్న లాభాల్లో కొంత శాతం పక్కన పెట్టి కంపెనీ భవిష్యత్తు కోసం, బహుముఖ వ్యాపార విస్తరణ కోసం ఖర్చు చేయనున్నామని, కేవలం బొగ్గు మాత్రమే కాకుండా ఇతర ఖనిజ పరిశ్రమల్లోకి కూడా సింగరేణి సంస్థ విస్తరించడానికి కృషి చేస్తున్నామని సింగరేణిని అగ్రగామిగా నిలపడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక ప్రణాళిక మరియు ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు పేర్కొన్నారు. హైదరాబాద్ లోని మహాత్మా జ్యోతిబాపూలే ప్రజా భవన్ లో సోమవారం ఉదయం ఆయన సింగరేణి కార్మికులకు లాభాల వాటా చెక్కులను పంపిణీ చేసిన అనంతరం ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, సింగరేణి ప్రాంత ఎమ్మెల్యేలు, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు పాల్గొన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడటం తమ ధ్యేయం అని, తెలంగాణ కొంగు బంగారమైన సింగరేణి భవిష్యత్తుకు భరోసా ఇచ్చేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు పేర్కొన్నారు. లాభాల విషయంలో గత ప్రభుత్వం మాదిరిగా తాము దాపరికాలు చేయడం లేదని, వచ్చిన లాభాల్లో కొంత శాతం సంస్థ కొత్త గనులు ప్రారంభించడానికి, కొత్త వ్యాపారాలు చేపట్టడానికి వినియోగిస్తున్నామన్నారు. సింగరేణి సంస్థ అభివృద్ధిలో తమ వంతుగా విశేషమైన సేవ చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల సేవలను గుర్తిస్తూ తొలిసారిగా లాభాల నుంచి ఒక్కొక్కరికి రూ.5 వేల రూపాయలు చెల్లిస్తున్నామన్నారు.

**లాభాల వాటా, దీపావళి బోనస్ లు, పండుగ అడ్వాన్స్ లు కలిపి రూ. 1261 కోట్ల రూపాయల చెల్లింపు**

సింగరేణి కార్మికులకు లాభాల వాటా కింద సగటున ఒక్కో కార్మికుడికి 1.90 లక్షల చొప్పున 796 కోట్ల రూపాయలను, దీపావళి బోనస్ కింద ఒక్కో కార్మికుడికి రూ.93,750 చొప్పున రూ.375కోట్లను, దసరా పండుగ అడ్వాన్స్ కింద ఒక్కో కార్మికుడికి రూ.25 వేల చొప్పున 90 కోట్ల రూపాయలను కలిపి కంపెనీ ఈ నెలలో రూ.1261 కోట్ల ను చెల్లిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఈ నెల 3 వ తేదీన పండుగ అడ్వాన్స్ ను ఈ రోజున ప్రజా భవన్ వేదికగా లాభాల వాటా కింద రూ. 796 కోట్లను చెల్లించినట్లు పేర్కొన్నారు. దీపావళి బోనస్ ను పండుగకు ముందు సింగరేణి చెల్లిస్తుందని తెలిపారు. రానున్న కాలంలో బొగ్గు నిల్వలు తగ్గిపోవడంతో పాటు బొగ్గుతో నడిచే థర్మల్ విద్యుత్ కేంద్రాలపై పర్యావరణహిత ఆంక్షలు కూడా ఉంటాయి కనుక సింగరేణి సంస్థ తన మనుగడ కొనసాగించడం కోసం లిథియం వంటి ఇతర పరిశ్రమలలోకి అడుగు పెట్టబోతోందని, థర్మల్ విద్యుత్, సోలార్ విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటుతో పాటు ఇంకా ఇతర గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తులను చేపట్టనున్నదని పేర్కొన్నారు. కొన్ని విదేశీ కంపెనీలతో కలిసి ఉమ్మడి భాగస్వామ్యంతో అధునాతన ఉత్పత్తుల పరిశ్రమలు కూడా ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. సింగరేణి ప్రాంతంలో ఉన్నవి ఖాళీ ప్రదేశాలు కావని అవి భవిష్యత్తులో గ్రీన్ ఎనర్జీ ప్లాంట్లకు ఆవాసాలు కానున్నాయని ఇవే ఇకపై సింగరేణికి నిధులు సమకూర్చే ఆస్తులని తెలిపారు.

**దసరా సందర్భంగా ప్రతి గనిలో విందు-ఉత్పాదకత పై అవగాహన**

సింగరేణి సంస్థ బాగా పనిచేస్తున్నప్పటికీ బొగ్గు ఉత్పత్తి వ్యయం చాలా వరకు తగ్గించుకోవాలని అప్పుడే కంపెనీ కి భవిష్యత్తు ఉంటుందన్నారు. బొగ్గు ఉత్పత్తిలో సింగరేణి కార్మికుల ఉత్పత్తి వ్యయం కన్నా కాంట్రాక్టు కార్మికుల ఉత్పత్తి వ్యయం చాలా తక్కువగా ఉందని, ఈ వ్యత్యాసాలను సవరించుకుంటే సింగరేణి సంస్థ మరింత ఎక్కువ లాభాలను, అభివృద్ధిని సాధించగలదన్నారు. కార్మికులకు ఈ వాస్తవాలు వివరించడం కోసం దసరాకు ముందు 11వ తేదీన అన్ని గనుల్లో కంపెనీ ఖర్చుతో పెద్ద ఎత్తున విందు ఏర్పాటు చేయాలని అదే కార్యక్రమంలో కార్మికులకు సంస్థ వాస్తవ పరిస్థితులను ఉత్పత్తి వ్యయం తగ్గింపు, భవిష్యత్తు వ్యాపార విస్తరణ చర్యల గురించి దృశ్య రూపంలో వివరించాలని తెలిపారు.

**సింగరేణి అభివృద్ధికి సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం**

సింగరేణి అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తాను కూడా స్వయంగా కొత్త గనుల కోసం కేంద్ర బొగ్గు శాఖ వారితో మాట్లాడానని, ఒడిశా రాష్ట్ర ముఖ్యమంత్రితో చర్చించానని, సింగరేణి ప్రాంతం నుంచి ఒక్క గని కూడా ఇతరులకు పోకుండా చూసే బాధ్యత ఈ ప్రభుత్వానిదే అని ఆయన హర్షధ్వనుల మధ్య ప్రకటించారు. సంక్షేమం విషయంలో ఆకాశమే హద్దుగా పనిచేస్తామని ఖర్చు విషయంలో ఎటువంటి ఆంక్షలు ఉండవని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారని తెలిపారు. త్వరలోనే సింగరేణి వ్యాప్తంగా నియోజకవర్గానికి ఒకటి చొప్పున యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నెలకొల్పబోతున్నామని, అలాగే సింగరేణి ప్రాంతంలో అత్యుత్తమ వైద్య సేవలు అందించేందుకు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

**రిటైర్డ్ కార్మికుల వైద్య సేవల పరిమితి రూ. 8 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంపు**

రిటైర్డ్ కార్మికులకు ప్రస్తుతం అమలు జరుపుతున్న సీ.పీఆర్ఎంఎస్ వైద్య సేవల పరిమితిని 8 లక్షల రూపాయలను 10 లక్షలకు పెంచుతున్నట్లు ప్రకటించారు. వారి సొంత గృహాలకు స్థలాలు కేటాయింపుపై త్వరలో వివరాలు సేకరించి చర్చిస్తామన్నారు. రిటైర్డ్ కార్మికుల పెన్షన్ పెంపుదల పై కూడా ఆలోచిస్తామని, తగు నిర్ణయం తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర రెవెన్యూ మరియు గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ సింగరేణి సంస్థ సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నప్పటికీ తమ ప్రాంతంలో హైదరాబాద్ తరహా అత్యుత్తమ స్థాయి విద్యను అందించే పాఠశాలలు ఏర్పాటు చేయాలని, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులను ఏర్పాటు చేసి కార్మికులకే కాక ఇతరులకు కూడా విద్య, వైద్య సేవలు అందించాలన్నారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ సింగరేణి సంస్థలో కోటి రూపాయల ప్రమాద బీమా సౌకర్యాన్ని తమ ప్రభుత్వం ఆధ్వర్యంలోనే ఏర్పాటు చేశామని, ఇక ముందు కూడా కార్మిక సంక్షేమానికి పెద్ద పీట వేస్తామన్నారు. తొలిసారిగా కాంట్రాక్టు కార్మికులను గుర్తించి వారికి బోనస్ ను అందిస్తున్నామని ఇది ఇకపై కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సింగరేణి సంస్థ సీఎండీ ఎన్.బలరాం స్వాగతోపన్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో ఇంకా సింగరేణి ప్రాంత ఎమ్మెల్యేలు కూనమనేని సాంబశివరావు, గడ్డం వినోద్, గడ్డం వివేక్ వెంకటస్వామి, ప్రేమ్ సాగర్ రావు, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, కోరం కనకయ్య, డాక్టర్ మట్టా రాగమయి, గండ్ర సత్యనారాయణ రావు, గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రాతినిధ్య కార్మిక సంఘం (ఐఎన్టీయూసి) సెక్రటరీ జనరల్, కనీస వేతనాల అమలు కమిటీ చైర్మన్ బి.జనక్ ప్రసాద్, తదితరులు ప్రసంగిస్తూ సింగరేణి కార్మిక సంక్షేమానికి, సమీప గ్రామాల అభివృద్ధికి రిటైర్డ్ కార్మికుల సమస్యలపై పలు సూచనలు చేశారు.

**లాభాల వాటా టాపర్ శ్రీనివాస్ కు రూ. 3.24 లక్షల బోనస్**

సింగరేణి వ్యాప్తంగా అత్యధిక లాభాల వాటా పొందిన కార్మికులు అధికారులకు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మంత్రులు, చెక్కుల్ని ప్రదానం చేశారు. శ్రీరాంపూర్ ఏరియాలో ఎస్.డి.ఎల్ ఆపరేటర్ గా పనిచేస్తున్న ఆసం శ్రీనివాస్ 304 రోజులు పని చేసి రూ. 3 లక్షల 24 వేల 150 రూపాయల లాభాల వాటాను పొంది సింగరేణి టాపర్ గా నిలిచాడు. ఆ తర్వాత కార్మికులు జెస్సి రాజ్ రూ. 3 లక్షల పదివేలు, ఎ.శ్రీనివాస్ కు రూ. 3 లక్షలు, ఎం.తిరుపతి రూ. 3 లక్షల రూపాయల లాభాల వాటా పొందారు. అలాగే కొందరు కాంట్రాక్టు కార్మికులకు కూడా ఈ సందర్భంగా 5000 రూపాయలు బోనస్ చెక్కులను పంపిణీ చేశారు.

# 8నెలల బాలుడికి అరుదైన జబ్బు





- 4నెలల్లో ఆసుపత్రుల్లో 8లక్షల ఖర్చు - కుమారుడు కోసం అప్పులు చేసి వైద్యం
- మీరిచ్చే విరాళాలు మాత్రమే ప్రాణం పోయగలవని తల్లిదండ్రుల వేడుకోలు
- ఫోన్ పే, గూగుల్ పే 6309528775

**సూర్య -చిగురుమామిడి**

ఇదిగో ఇక్కడ ఆ తల్లి చేతిలో కూర్చుని ఉన్న చిన్నారిని చూశారా... చిన్నారి పేరు రిషి పుట్టి ఏడాది కూడా పూర్తి కాలేదు.చూడగానే ముద్దులొలికించే ఈ చిన్నోడిని ఓ వ్యాధి కాటేసింది.ఏడాది పూర్తి చేసుకుంటున్న సమయంలో చాలా చలాకీగా కనిపించాల్సిన కుమా రుడు...తన శరీరంలోని ఒక్కో అవయవం క్రమంగా పనిచేయడం ఆపేశాయి. దీంతో ఆ తల్లిదండ్రుల వేదన అంతా ఇంతా కాదు. ఏడాది కూడా నిండని ఆ పసిబాలుడిని చూసి తల్లిదండ్రులు కన్నీళ్లు పెట్టని రోజంటూ లేదు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం చిన్న ములకనూర్ గ్రామానికి చెందిన పైడిపల్లి వెంకటమల్లు మమత దంపతులకు ఇద్దరు సంతానం.కూతురు రిత్విక(5), కుమారుడు రిషి 8నెలలు ఉన్నారు.అంత సంతోషంగా ఉంటున్న తరుణంలో రిషిని ఓ అరుదైన జబ్బు పట్టుకుంది.వారి సంతోషం ఎంతకాలం నిలువలేదు.రిషి అంబాడల ేదు,కూర్చోలేదు,కదలలేదు,టాయిలెట్‌కు వెళ్లలేదని ఆ తల్లిదండ్రులు ఆవేదనతో చెబుతున్నారు.సొంతంగా తన మెడను ఎలాంటి సపోర్టు లేకుండా సరిగ్గా ఉంచలేదు. ప్రస్తుతం ఎలాంటి ఫిజికల్ యాక్టివిటీ ఆ బిడ్డ సొంతంగా చేయలేదని చెబుతూ ఆ తల్లిదండ్రులు కన్నీంటి పర్యంతమవుతున్నారు.కేవలం కంటి చూపు, స్పర్శ మాత్రమే రిషికి ఉన్నాయి. రోజులు గడిచే కొద్దీ శరీరంలో ఒక్కో అవయవం పనిచేయడం మానేస్తుండ టంతో ఆ చిన్నారి జీవితం ప్రశ్నార్థకంగా మారింది గతేడాది 2024 ఫిబ్రవరి 2న రిషి జన్మించాడు.బాబు పుట్టగానే ఎంతో సంతోషపడ్డామని తల్లిదండ్రులు పైడిపల్లి వెంకటమల్లు మమతలు చెప్పారు.తన ఇద్దరు పిల్లలు సందడి చేస్తుంటే చలాకీగా నవ్వేవారమని ఇప్పుడు ఆ నవ్వులు కరువయ్యాయని నిద్రలేని రాత్రులు గడుపుతున్నామని చెబుతూ చాలా ఆవేదన చెందారు. తొలి నాలుగు నెల్లో రిషి ఆరోగ్యం బాగా ఉందని ప్రతి చర్యకు స్పందించే వాడని తల్లిదండ్రులు చెప్పుకొచ్చారు. అయితే తన శరీరంలో ఏదో మార్పులు జరుగుతున్నా యన్న విషయాన్ని గ్రహించలేకపోయామని చెప్పారు. ఇక 2024 మే లో ఒక్కసారిగా శరీరంలో పలు మార్పులు కనిపించడంతో ఆందోళనకు గురైనట్లు చెప్పారు.పాలు త్రాగించిన, నీళ్లు తాగించిన బాలుడు చాలా ఇబ్బంది పడేవాడని చెప్పుకొ చ్చారు.కొన్ని నెలలు నుండే బాలుడు మెడ కూడా సరిగ్గా పెట్టలేకపోతుం డటం గమనించినట్లు వెంకట మల్లు మమత దంప తులు చెప్పారు. ఆహారం తీసుకోవడంలో చాలా ఇబ్బంది పడుతున్నాడని గుర్తుచేసుకున్నారు. వెంటనే చిన్నపిల్లల డాక్టర్‌ను కలవడంతో ఆమె ఎంఆర్ఐ తీయించమని చెప్పారని వెల్లడించారు. ఆ తర్వాత స్కాన్ రిపోర్ట్ తీసుకుని పెద్ద హాస్పిటల్‌కు వెళ్లమని చెప్పినట్లు చెప్పారు.అయితే అక్కడ దయా గ్నసిస్ చేసిన తర్వాత తమ కుమారుడు ఇంత పెద్ద వ్యాధితో బాధపడుతున్నాడని తెలుసుకుని కుప్పకూలారు తల్లిదండ్రులు.శరీరంలోని అవయవాలు పనిచేసేందుకు కావాల్సిన ప్రోటీన్ వ్యవస్థ ధ్వంసమైందని వైద్యులు చెప్పారు.ఇక ఆ చిన్నారి అనుభవిస్తున్న నొప్పి మాత్రం తాను ఏడ్చినప్పుడే తమకు అర్థమవుతోందని తల్లిదండ్రు లు చెప్పారు.అయితే చిన్నారి శరీరంలో ధ్వంసమైన ప్రోటీన్‌ను రీప్లేస్ చేసేందుకు ఓ అద్భుతమైన మెడిసిన్ వచ్చిందని,అయితే అది చాలా ఖరీదుగల మెడిసిన్ వైద్యులు సూచించినట్లు తెలిపారు.చిన్నారి తిరిగి ఊపిరి తీసుకునేలా చేయగలదు, తినగలిగేలా చేయగలదు.తన గుండె కూడా సరిగ్గా కొట్టుకోగలదు.అయితే ఈ అద్భు తం జరిగి చిన్నారి తిరిగి నవ్వుతూ రావాలంటే ఆ అద్భుతం మీరే కావాలి. అవును మీరిచ్చే విరాళాలతో మాత్రమే చిన్నారి ప్రాణాలను నిలపగలం. రోజులు గడుస్తున్న కొద్దీ బాలుడి ప్రాణాలకు ప్రమాదం ఏర్పడే అవకాశం ఉంది. ఒక ప్రాణం నిలిపేందుకు డబ్బు పెద్ద సమస్య కాదు.రిషి ప్రాణాలను నిలుపుదాం.మీరు విరా ళంగా ఇచ్చే ప్రతి వంద రూపాయలు తమ కుమారుడి ప్రాణం నిలిపేందుకు దగ్గరగా చేరుస్తుందని తల్లిదండ్రు లు దీనంగా చేతులు జోడించి అడుగుతున్నారు. విరాళం అందజేసే వారు ఫోన్ పే,గూగుల్ పే 6309528775 చెయ్యాలని వేడుకుంటున్నారు.

# ఇజ్రాయిల్ దాడులను ఖండిస్తూ సిపిఐ ఆధ్వర్యంలో నిరసన

**సూర్య సిరిసిల్ల టౌన్**

అమెరికా అండతో పాలస్తీనా గాజాలపై ఇజ్రాయిల్ చేస్తున్న దాడులను ఖండిస్తూ అంబేద్కర్ చౌరస్తాలో సిపిఐ,సిపిఐఎంఎల్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి పంతం రవి,సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి సోమిశెట్టి దశరథం మాట్లాడుతూ ఇజ్రాయిల్ తన ఆధిపత్యాన్ని చలాయిస్తూ అమెరికా మద్దతుతో పాలస్తీన,గాజపై అనవసరంగా యుద్ధం ప్రకటించిందని అన్నారు. ఐక్యరాజ్య సమితిలో యుద్ధాన్ని వెంటనే ఆపాలని తీర్మానం చేసిన అమెరికా గుత్త ఆధిపత్యంతో ఇజ్రాయిల్ ను



ప్రోత్సహిస్తూ పాలస్తీనాలోని గాజా ప్రాంతాన్ని బాంబులతో కాక వికలం చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ యుద్ధం మూలంగా ఇప్పటికే పాలస్తీనాలో సుమారు ఎనిమిది శాతం మంది ప్రజలు మరణించారని మరో ఎనిమిది శాతం మంది క్షతగాత్రులు అయ్యారని అమాయకుల ప్రాణాలు గాలిలో కలిసి పోతున్నాయని ఆస్తి నష్టంతో పాటు విపరీతమైన ప్రాణనష్టం జరిగిందని అన్నారు. కమ్యూనిస్టు వామపక్ష పార్టీలు ప్రపంచ శాంతిని కోరుకుంటాయని తక్షణమే పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులను ఆపాలని,మానవతవాదులు,ప్రజలు యుద్ధాన్ని తీవ్రంగా ఖండించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు గాజుల లింగము,మంత్రి చంద్రయ్య,అజ్జ వేణు,ఎర్రజెండా పవర్లూమ్ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ బోద్దుల శ్రీహరి,తడక రాములు,బుజ్జ దేవదాసు,సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## మలేషియాలో అచేతనంగా కొలనూర్ వాసి

**- స్వదేశానికి రప్పించాలని కుటుంబ సభ్యుల వేడుకోలు**

**- వెంటనే స్పందించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**సూర్య కోనరావుపేట**



ఉన్న ఊరిలో ఉపాధి కరువై ఉపాధి కోసం గంపెడాశలతో మలేషియా దేశం వెళ్ళిన ఓ యువకుడు అనారోగ్యం బారిన పడి అచేతనంగా దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నాడు. రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం కొలనూరు గ్రామానికి చెందిన కల్లూరు మోహన్ (35) మలేషియా వెళ్లాడు. గత మూడు నెలల క్రితం నుండి మోహన్ కుటుంబ సభ్యులతో కాంటాక్ట్ లేకుండా పోయాడు. దీంతో కుటుంబ సభ్యులు మోహన్ కు ఏమైందోనని కన్నీరు మున్నీరుగా విలపించగా స్నేహితుల ద్వారా మోహన్ పరిస్థితిని తెలుసుకున్నారు. అక్కడ ఓ కంపెనీ లోని స్టోర్ రూమ్ లో అచేతనంగా కదలలేని స్థితిలో ఉన్న మోహన్ పరిస్థితిని వీడియో తీసి పంపించగా చూసిన కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరు అవుతున్నారు. మోహన్ ను ఎలాగైనా స్వదేశానికి రప్పించాలని మోహన్ భార్య మౌనిక, కుటుంబ సభ్యులు,గ్రామస్తులు సీఎం రేవంత్ రెడ్డి,ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ లను కోరుతున్నారు.

**స్పందించిన ఆది....**

దుబాయ్ పర్యటనలో ఉన్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మోహన్ విషయం తెలుసుకొని వెంటనే స్పందించి స్థానికులకు ఫోన్ చేసి మోహన్ పరిస్థితిని వివరాలను అడిగి తెలుసుకున్నారు. వెంటనే మలేషియాలోని ఎంబసీ అధికారులకు లేఖ రాశారు. మోహన్ కు మెరుగైన వైద్యం అందించి స్వదేశానికి పంపేలా ఏర్పాట్లు చేయాలని ఎంబసీ అధికారులతో మాట్లాడారు.

## ఆర్థిక సహాయం అందజేత

**సూర్య. ఇల్లంతకుంట**



మండలంలోని పెద్ద లింగాపూర్ గ్రామంలోని నిరుపేద కుటుంబాలై, తల్లి దండ్రులను కోల్పోయి అనాథ పిల్లలకు తాజా మాజీ సర్పంచ్ గోడిశెల జితేందర్ గౌడ్ ఆర్థిక సహాయంగా 10 మంది కి ఒక వెయ్యి చొప్పున రూ. 10 వేల నగదును సోమవారం అందజేశారు. బతుకమ్మ, దసరా పండగల పూట దిగులుపడుకుండా తను వున్నానంటు, అక్కున చేర్చుకొని వారికి నగదును అందించగా గ్రామస్తులు, కుల సంఘాల నాయకులు అభినందనలు తెలిపారు. కోలపురం పావని, శీలం వివేక్,బాలసాని చరణ్,బాలసాని వైష్ణవి,నర్ర సహస్ర,శీలం సుమలత, శీలం మహేశ్,వెగ్గళం స్వాతి,వెగ్గళం స్నేహా,వెగ్గళం వెన్నలలకు అందించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తల్లి దండ్రులను కోల్పోయిన పిల్లల భవిష్యత్తు కై భరోసా కల్పిస్తూ, వారికి ఏ అవసరం వున్నప్పటికైన దృష్టికి తీసుకురావాల్సిందిగా సూచిస్తూ కోరారు. పదవి వున్న లేకపోయినా గ్రామ ప్రజల సంక్షేమానికి అందుబాటులో వుంటూ సేవలనదిస్తానన్నారు.

## వీధి లైట్లు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

సిరిసిల్ల పట్టణంలోని ఏడవ వార్డులో వీధిలైట్లు ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు శ్రీరాముల వెంకటేశం జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. పట్టణంలోని సాయి నగర్ ఏడవ వార్డులో గత ఆరు నెలలుగా వీధిలైట్లు వెలగడం లేదని ఆయన తెలిపారు. ఈ విషయమై మున్సిపల్ కమిషనర్ కు ఎన్నోసార్లు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోవడంలేదని ఆయన వాపోయారు. సిరిసిల్ల పట్టణ శివారులో ఉన్న తమ ప్రాంతంలో వీధిలైట్లు లేక వార్డు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. పండగ వేల వీధిలైట్లు లేకపోవడంతో ఆడపడుచులు, చిన్నపిల్లలు అసౌకర్యానికి గురవుతున్నారని శ్రీరాముల వెంకటేశం తన ఫిర్యాదుల పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి సాయి నగర్ లో వీధిలైట్లు ఏర్పాటు చేయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## గంజాయి తరలిస్తున్న వ్యక్తి అరెస్టు

**- రిమాండ్ కు తరలింపు - సీఐ వెంకటేశ్వర్లు**

**సూర్య రుద్రంగి**

రుద్రయ్య మండల కేంద్రంలో గంజాయి తరలిస్తున్న వ్యక్తిని పట్టుకొని అరెస్టు చేయడం జరిగిందని చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు. వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం నిజాంబాద్ జిల్లా ఆర్మూర్ మండలం ఖానాపూర్ గ్రామానికి చెందిన సింగిరెడ్డి శ్రీధర్ (24) అనే వ్యక్తి గత కొన్ని రోజుల నుండి గంజాయి కి అలవాటు పడడం జరిగిందన్నారు. సోమవారం శ్రీధర్ గంజాయిని కొనుగోలు చేసి తాగగా మిగిలిన గంజాయితో వేములవాడ నుండి ఆర్మూర్ కు వెళుతుండగా మార్గమధ్యంలో పక్క సమాచారం మేరకు రుద్రంగి ఎస్ఐ సిరిసిల్ల అశోక్ సిబ్బంది శ్రీధర్ ను పట్టుకోవడం జరిగిందన్నారు. అతని వద్ద నుండి 70 మిల్లి గ్రాముల గంజాయిని, గంజాయి సేవించేందుకు వాడిన పైపును, మోటార్ సైకిల్ ని స్వాధీనం చేసుకొని పంచనామా నిర్వహించి శ్రీధర్ ను రిమాండ్ కు తరలించినట్లు సిఐ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ ప్రాంతంలో ఎవరైనా గంజాయిని పండించిన, అమ్మిన, సేవించిన చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా గంజాయి సేవిస్తే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన కోరారు. ప్రతి పోలీస్ స్టేషన్లో గంజాయి నిర్ధారణ టెస్ట్ కిట్లను అందుబాటులో ఉంచామని తమ సమాచారం ఇస్తే వారికి పరీక్షలు నిర్వహించి చర్యలు తీసుకుంటామన్నారు.

## కేంద్ర సహాయ మంత్రి ని కలిసిన విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్యవేదిక

**సూర్య బోయినపల్లి**



రాజన్న సిరిసిల్లా లో ని విశ్వబ్రాహ్మణ విశ్వ కర్మ ఐక్య సంగం13 మండలాల అధ్యక్షులు కేంద్ర హెూం శాఖా సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది విషయం 13 మండలాల కు కమిటీ భవనాలు గురించి విన్నవించడము జరిగింది. దీనికి మంత్రి సానుకూలంగా హామి యివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో 13 మండలాల అధ్యక్షులు పౌరం అధ్యక్షుడు ఉదారి నరసింహాచారి సనుగుల రవీంద్రర్ చారి ,చెలిమెల ఆంజనేయులు చారి , నర్మాల సద్గుణ చారి , చందనం రవీందర్ చారి ,తుపాకుల సత్యం చారి ,సంకోజు సత్తయ్య చారి , కొలనూరి వేణుగోపాల్ చారి , చిలుముల శ్రీనివాస చారి , సనుగుల రాజు చారి , చెందనం సతాయ్య చారి , కాశో జి గణేష్ చారి, దేశారాజు కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మల్కపేట రామాలయాన్ని సందర్శించిన సుప్రీం కోర్టు జడ్జి

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలం మల్కపేట గ్రామంలో చల్మెడ జానకీదేవి జ్ఞాపకార్థం మాజీ న్యాయశాఖ చల్మెడ ఆనందరావు నిర్మించిన శ్రీసీతారామస్వామి ఆలయాన్ని, పాఠశాలను సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ పులిగోరు వెంకట సంజయ్ కుమార్ సోమవారం సందర్శించారు. ముందుగా గ్రామంలోని జానకీదేవి పాఠశాలలో తరగతి గదులను పరిశీలించి, మల్కపేట రిజర్వాయర్ ప్యాకేజీ- 9 బండ్ 4 పై నిర్మించిన శ్రీసీతారామస్వామి ఆలయాన్ని పరిశీలించారు. అనంతరం ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా అర్చకులు స్వామివారి ప్రసాదాన్ని అందజేసి, కండువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వగ్రామంలో విశాలమైన వాతావరణంలో బడి, గుడి నిర్మించడం అభినందనీయమన్నారు. అత్యంత అద్భుతంగా ఆలయాన్ని నిర్మించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు చల్మెడ మధుసుదన్ రావు, అడ్వకేట్ రామరావు, శ్రీధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఆరె లతమహేందర్ ,తదితరులు ఉన్నారు.

## దుర్గామాతను దర్శించుకున్న మాజీ సర్పంచ్ చిందం రమేష్..

**సూర్య బోయినపల్లి**



బోయినపల్లి మండలం తడగొండ గ్రామంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపం వద్ద సోమ వారం తాజా మాజీ సర్పంచ్ చిందం రమేష్ పూజలు నిర్వహించి అమ్మవారి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవాని మాత కృపతో పాడిపంట వర్షాలు సమృద్ధిగా కురిసి సుఖశాంతులతో ప్రజలు ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో భవానీ మాత దీక్షా స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతకంతో మేకలు మృత్యువాత

**సూర్య - మానకొండూర్**



విద్యుత్ షాక్ తో మేక మృతి చెందిన ఘటన సోమవారం చోటు చేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని శంషాబాద్ చెందిన గడ్డి అయిలయ్య కు చెందిన మేకలు మందోని కుంట వద్ద మేపుతూఉండగా అక్కడే ఉన్న ఇనుప కరెంటు పోలు పై పిట్టగూడు పెట్టడంతో దాని ద్వారా విద్యుత్ ప్రవహించడంతో రెండు మేకలకు విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మేకలు మృత్యువాతపడ్డాయి. మృతిచెందిన మేకలు దాదాపు రూ.25 వేలు వరకు ఉంటుందని బాధితుడు గడ్డి అయిలయ్య తెలిపారు. విద్యుత్ అధికారు, ప్రభుత్వం స్పందించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు...

## ఎమ్మెల్యే నీ కలిసిన పద్మశాలి సేవా సంఘం సభ్యులు

**సూర్య, రాయికల్**



రాయికల్ మండలం కుమ్మరి పెల్లి పద్మశాలి సేవా సంఘం సభ్యులు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని ఎమ్మెల్యే క్వార్టర్స్ లో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘ నాయకులు తమ గ్రామంలో సంఘ భవన నిర్మాణం అసంపూర్తిగా ఉన్నదని, సంఘ భవనం పూర్తి కావడానికి మరొక 3 లక్షల వరకు నిధులు అవసరమవుతాయని,అట్టి నిదులు మంజూరు చేయగలరని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే నిధుల మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు సంఘ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయికల్ మున్సిపల్ చైర్మన్ మోర హనుమాన్లు,సంఘం అధ్యక్షులు నారాయణ,కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గాదేవి ప్రత్యేక పూజలో పాల్గొన్న జువ్వాడి కృష్ణారావు

**సూర్య :కోరుట్ల రూరల్**



మండలం చిన్న మెట్ పల్లి గ్రామం లో దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలను పురస్కరించుకుని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈరోజు గ్రామంలోని దుర్గాదేవి అమ్మవారి మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం గ్రామస్తులతో కలిసి అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం, కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు పన్నాల అంజిరెడ్డి, చిన్న మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆర్మూర్ గంగాధర్, గ్రామ దుర్గ మాత సేవా సమితి అధ్యక్షులు కొట్టాల మహిపాల్ రెడ్డి అశోక్ రెడ్డి సంధి రెడ్డి ,తిరుపతిరెడ్డి, ఆసం విజయ్ కుమార్, నాగులపల్లి రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## కొలువు దీరిన మార్కెట్ కమిటీ పాలకవర్గం

**సూర్య మల్యాల**

మల్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం సోమవారం కొలువుదీరింది చైర్ పర్సన్ గా బత్తిని మల్లేశ్వరి వైస్ చైర్మన్ గా జీవన్ రెడ్డి డైరెక్టర్ గా బొల్లం పాపిరెడ్డి కంబాల రాజమల్లు రామిడి శేఖర్ బర్ల లింగయ్య డబ్బు సత్యవతి కనుకట్ల జలంధర్ యల్లా స్వామి రెడ్డి ముద్ద మల్లేశం ముప్పారపు విద్యాసాగర్ కోలాగాని మారుతి కొంబర్ల రవీందర్ గాంధే కోటేష్ సింగల్ విండో చైర్మన్ కొడిమ్యాల జిల్లా మార్కెట్ శాఖ అధికారి జగిత్యాల వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ మల్యాల గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి మార్కెట్ కమిటీ కార్యదర్శి వరలక్ష్మి వీరికి బాధ్యతలు అప్పగించారు ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లేశ్వరి మాట్లాడుతూ తన నియమకానికి సహకరించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తోపాటు మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు మార్కెట్ యార్డ్ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగ ఆనందరెడ్డి మాజీ జెడ్పిటిసి దారం ఆదిరెడ్డి ముత్యంపేట మాజీ సర్పంచ్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ నాయకులు ముత్యం శంకర్ గౌడ్ ముత్యాల నర్సింహారెడ్డి వ్యాక లక్ష్మణ్ మరాటి లక్ష్మీనారాయణ శనిగారం తిరుపతి దిండు ప్రవీణ్ కుమార్ తాళ్ల హరినాథ్ మర్రి లక్ష్మణ్ శ్రీ కోటి శ్రీకాంత్ ఆగంతం వంశందర్ గుర్రం వెంకన్న గౌడ్ తొట్ల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు

# సిఈఐఆర్ అప్లికేషన్ సద్వినియోగం చేసుకోవాలి

**- జిల్లా పరిధిలో పోగొట్టుకున్న, చోరికి గురైన 104 మొబైల్ ఫోన్లను అందజేత- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**




**సూర్య జగిత్యాల ప్రతినిధి**

సెల్ ఫోన్ పోయిన, చోరీకి గురైన ఆందోళన చెందవద్దని %జజు×=% ద్వారా తిరిగి పొందవచ్చని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో పోగొట్టుకున్న, చోరి గురైన సుమారు 20 లక్షల విలువగల 104 మొబైల్ ఫోన్ లను స్వాధీనం చేసుకొని బాధితులకు అప్పగించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... పోయిన లేదా చోరీకి గురైన మొబైల్ ఫోన్లను త్వరితగతిన పట్టుకోవడానికి CEIR వెబ్సైట్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. CEIR వెబ్సైట్లో వినియోగదారులు వివరాలను నమోదు చేసుకుంటే మొబైల్స్ ని ఈ పోర్టల్ ద్వారా సులభంగా స్వాధీనం చేసుకునే ఆస్కారం ఉంటుందని తెలిపారు. పోయిన సెల్ ఫోన్ల రికవరీ కోసం ఇన్స్పెక్టర్ స్థాయి అధికారి ఆధ్వర్యంలో ఒక %=ూ×%, హెడ్ కానిస్టేబుల్, ఇద్దరు కానిస్టేబుల్ లతో ప్రత్యేక టీం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 601 ఫోన్ లను రికవరీ చేసి బాధితులకు అందించడం జరిగిందని అన్నారు. %జజు×=% ఆవశ్యకతను తెలుపుతూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. పోయిన సెల్ ఫోన్ పట్ల అశ్రద్ధ చేస్తే ఫోన్లలో ఉన్న వ్యక్తిగత ఆధారం గురించి నష్టాన్ని కాజేస్తుందన్నారు. ఇది వ్యక్తిగత, సామాజిక భద్రతకు భంగం కలుగుతుందన్నారు. దొంగిలించిన ఫోన్లతో నేరాలకు పాల్పడే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ %జజు×=% వెబ్సైట్లో వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. అదే విదంగా ఎవరైనా సెకండ్ హాండ్ ఫోన్ లు కొనే ముందు అప్లికేషన్లో అట్టి ఫోన్ యొక్క వివరాలను అనగా %×వీజు×% నంబర్లు నమోదు చేసి చెక్ చేసుకోవాలని తద్వారా అట్టి ఫోన్ ఆ ఫోన్ యొక్క స్టేటస్ తెలుస్తుంది అన్నారు. అదేవిధంగా ఎవరికైనా సెల్ఫోన్లు దొరికితే సంబంధిత పోలీస్ స్టేషన్లో గాని లేదా ఆ నెంబర్ వారికి ఫోన్ చేసి వారికి అప్పగించాల్సిందిగా సూచించారు. ఈ సందర్భంగా సాంకేతికతను ఉపయోగించి మొబైల్ ఫోన్లో రికవరీ చేయడంలో ప్రతిభ కనబరిచిన ఐటి కోర్ ఇన్స్పెక్టర్ రఫీక్ ఖాన్ CEIR టీం RSI కృష్ణ, హెడ్ కానిస్టేబుల్ మహుముద్ , కానిస్టేబుల్ లు అజర్, యాకూబ్, మల్లేశం లను జిల్లా ఎస్పీ అభినందించి ప్రశంస పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాధితులు తమ యొక్క ఫోన్ పోయినా విధానాన్ని వారు ఫోన్ పోయినప్పుడు అవలంబించిన విధానాన్ని తెలియజేశారు. సాంకేతికతను ఉపయోగించి పోయిన సెల్ఫోన్లను తిరిగి కనిపెట్టి తమకు ఇచ్చినందుకు బాధితులు ఎస్పీ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటి కోర్ ఇన్స్పెక్టర్ రఫీక్ ఖాన్ , CEIRటీం హెడ్ కానిస్టేబుల్ మహుముద్ , కానిస్టేబుల్ లు మల్లేశం ,అజర్ యాకూబ్ పాల్గొన్నారు.

# కరీంనగర్ జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తా

**- ఎన్నికల్లో చెప్పిందేంటి ఇప్పుడు చేస్తున్నది ఏంటీ - బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన ఇళ్ల పట్టాలను రద్దు చేయిస్తారా**
**- ఇళ్ల స్థలాలు ఇప్పించి వాటిని నిర్మించే వరకు వారి పక్షాన పోరాడుతా**
**- సీఎం రేవంత్ రెడ్డి స్పందించండి.. కరీంనగర్ జర్నలిస్టులకు న్యాయం చేయండి**
**- సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ బహిరంగ లేఖ**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ జర్నలిస్టులకు బీఆర్ఎస్ సర్కారు 2bhk ఇళ్ల స్థలాలను అందించిందని, వాటిని కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేయటం దారుణమని కరీంనగర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు.. 118 మంది జర్నలిస్టులకు మల్కాపూర్, చింతకుంట, గ్రామ శివారులో ఇళ్ల పట్టాలను బీఆర్ఎస్ ప్రభుత్వం అందించిందని కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని రద్దు చేసిందని అన్నారు.. కరీంనగర్ జర్నలిస్టుల పట్ల చిత్తశుద్ధి ఉంటే వారికి ఇళ్లను నిర్మించి ఇవ్వాలని గంగుల కమలాకర్ డిమాండ్ చేశారు.. కరీంనగర్ జర్నలిస్టుల ఇళ్ల పట్టాలపై న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తానని, ఇళ్ల స్థలాలు ఇప్పించి వాటిని నిర్మించే వరకు పోరాటం చేస్తానని గంగుల కమలాకర్ తెలిపారు.. కరీంనగర్ జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై సీఎం రేవంత్ రెడ్డి గారు వెంటనే స్పందించి ఇళ్ళను నిర్మించి ఇవ్వాలని బహిరంగ



లేఖలో కోరారు.. దసరా పండుగ వేళ ఇళ్ల స్థలాల రద్దు వార్త వారి కుటుంబాల్లో ఆవేదనను నింపిందని, ఇది ప్రభుత్వాలకు మంచిది కాదని లేఖలో సీఎం రేవంత్ రెడ్డిని గంగుల కమలాకర్ కోరారు.. వెంటనే స్పందించి జర్నలిస్టుల పక్షాన నిలవాలని సూచించారు.. జర్నలిస్టులు కూడా ఆవేదన చెందొద్దని అండగా ఉంటానని భరోసా అందించారు గంగుల కమలాకర్..

# జర్నలిస్టుల నోటికాడ ముద్దను లాగేసుకుంటారా?

**- బతుకమ్మ పండుగకు ముందు జర్నలిస్టుల బతుకులతో ఆటలా..? - ఇదేనా ఇందిరమ్మ రాజ్యమంటే**
**- కరీంనగర్ జర్నలిస్టులు ఏమీ అన్యాయం చేశారు.?**
**- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ బహిరంగ లేఖ**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

బతుకమ్మ పండుగ ముందర కరీంనగర్ జర్నలిస్టులకు తీరని అన్యాయం జరిగింది. గత ప్రభుత్వం ఇచ్చినపట్టాలను మీ ప్రభుత్వం రద్దు చేయడం బాధాకరమైన విషయం అని కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు.కరీంనగర్ జర్నలిస్టుల ఇండ్ల స్థలాలనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ బహిరంగ లేఖ వ్రాశారు.దానిలో మంత్రి తెలుపుతూఅన్ని పథకాల్లో మహిళలకే మీరు ప్రాధాన్యత ఇస్తామని.. 'మహాలక్ష్మి' పథకం అందిస్తామని... ఇంటి యజమానురాలుగా మహిళనే ఉంటుందని కాంగ్రెస్ పార్టీ గతఎన్నికల మేనిఫెస్టోలో పొందుపర్చింది. సీఎం హెూదాలో మీరు, మీ మంత్రివర్గ సహచరులు సైతం ఇదే వి చెప్పారు. కానీ అందుకు భిన్నంగా తెలంగాణలో అతి పెద్ద పండుగైన విజయదశమి ముందర, మహిళలకుఇష్టమైన బతుకమ్మ పండుగ ముంగిట జర్నలిస్టు కుటుంబ సభ్యులైన మహిళల పేరిట ఇచ్చిన ఇండ్ల స్థలాలను రద్దు చేసివారిని తీవ్ర మానసిక క్షోభకు గురిచేయడం ఎంతవరకు సమంజస అని ప్రశ్నించారు. చావుకబురు చల్లగా చెప్పినట్టు గతంలో ఇచ్చినవి రద్దు అయ్యాయని ఇప్పుడు అధికారులు చెప్పడం బాధాకరం. నోటి కాడ ముద్ద లాగేసుకున్నట్లు మీ



ప్రభుత్వం అనుసరించిన తీరు శోచనీయం అని అన్నారు. అర్హులైన జర్నలిస్టులందరికీ అండగా నిలబడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. అందులోభాగంగా రద్దు చేసిన ఇండ్ల పట్టాలను వెంటనే పునరుద్ధరించడంతోపాటు ఆ స్థలాల్లో డబుల్ బెడ్రూం ఇండ్లను నిర్మించిఇవ్వాలని కోరారు. జిల్లాలో అర్హులుగా ఉండి ఇండ్ల స్థలాలకు నోచుకోని మిగిలిన జర్నలిస్టులకు కూడా ఇంటిపట్టాలు ఇవ్వాలి. ఈ విషయంలో మీరు సానుకూల నిర్ణయం తీసుకుంటారని ఆశిస్తున్నానని లేఖలో పేర్కొన్నారు.

## పంట పొలాలను పరిశీలించిన ఏడిఏ సునీత

**సూర్య, ఇల్లందకుంట**



ఇల్లందకుంట మండలంలోని టేకుర్తి గ్రామంలో సోమవారం క్షేత్ర స్థాయి సందర్శనలో భాగంగా ఏడిఏ సునీత రైతుల పంట పొలాలను పరిశీలించారు.
ఇందులో ముఖ్యంగా ప్రస్తుతం పంట పొలాలపై బ్యాక్టీరియల్, అగ్గి తెగులను గమనించి వాటి నివారణకై తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించి తగు సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ సంపత్ యాదవ్, టేకుర్తి గ్రామ కోఆర్డినేటర్ యామ శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.

## స్కందమాత అవతారంలో అమ్మవారు

**సూర్య కోరుట్ల టౌన్**



పట్టణములోని కాలేజి గ్రౌండ్ వద్ద గల దుర్గా దేవాలయంలో కొలువైన అమ్మవారు దుర్గ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం స్కందమాత అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారిని దర్శించుకొని, మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పెండెం గణేష్, ఆలయ అర్చకులు పాలేపు రాముశర్మ, నిర్వాహకులు దగ్గుల నర్సయ్య, గురుడు లక్ష్మీపతి, కొక్కుల మురళి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మున్సిపల్ కౌన్సిలర్

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

సిరిసిల్ల పట్టణం 34వ వార్డులో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను మున్సిపల్ కౌన్సిలర్ దార్ల కీర్తన సందీప్ పంపిణీ చేశారు. సోమవారం వార్డులో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో లబ్ధిదారులు ఆడెపు సాత్విక్ కు 18000 రూపాయలు,గాజుల లావణ్యకు 13500 రూపాయలు, సుద్దాల నాగలక్ష్మికి 11000 వేల రూపాయల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ దార్ల కీర్తన సందీప్ మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రులలో చికిత్స పొందిన పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఒక వరం లాంటిదని, పేద ప్రజల సంక్షేమమే ప్రధాన ఆశయంగా ముఖ్యమంత్రి సహాయనిధి ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా చెక్కుఅందుకున్న లబ్దిదారులు మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారకరామారావుకు చెక్కు మంజూరికి కృషి చేసిన కౌన్సిలర్ దార్ల కీర్తన సందీప్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చెరుకు పాపయ్య, నల్ల రాజు, ఆడెపు, శ్రీనివాస్ చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ మహాశక్తి అమ్మవార్లను దర్శించుకున్న ఎమ్మెల్యేలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ మహాశక్తి అమ్మవార్లను ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్,కవ్వంపల్లి సత్యనారాయణ దర్శించుకున్నారు. అమ్మవార్ల దర్శనం అనంతరం కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ను మర్యాద పూర్వకంగా కలిసినారు.

## ఎక్సైజ్ దాడులలో పట్టుకొన్న మద్యాన్ని ధ్వంసం చేసిన పోలీసులు

**సూర్య మేడిపల్లి**

ఇటీవల జరిగిన ఎమ్మెల్యే,ఎంపీ ఎన్నికలలో ఎక్సైజ్ దాడులలో పట్టుబడిన 350లీటర్ ల మద్యం విలువ 170000రూపాయల మద్యాన్ని సోమవారం రోజు మేడిపల్లి స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ధ్వంసం చేశారు.ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ సీ ఐ సి హెచ్ రాజమౌళి,మేడిపల్లి ఎస్సై శ్యామ్ రాజ్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆరేపల్లి లో దేవాలయ నిర్మాణానికి శంకుస్థాపన

**సూర్య కొత్తపల్లి / కరీంనగర్ రూరల్**



కరీంనగర్ లోని అరెపెల్లిలో అయ్యప్ప భక్త బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప దేవాలయ నిర్మాణ శంకుస్థాపన కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి గౌ.శ్రీ.పురుమల్ల శ్రీనివాస్ చేశారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు,ప్రజాప్రతినిధులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.